PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 14, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 04 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఇరాన్‌తో యుద్ధం: ఇరాక్ తరహాలో సాగదు, త్వరలోనే ముగిస్తాం




ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు మూడో రోజుకు చేరుకున్న నేపథ్యంలో, అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక ప్రకటన చేశారు.

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు మూడో రోజుకు చేరుకున్న మిగతా 2లో

## చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టిన పడవ



ఒమన్ సముద్ర తీరంలో ఘోరం జరిగింది.

భారీ చమురు ట్యాంకర్‌ను పేలు డు పదార్థాలతో నింపిన మరో పడవ ఢీకొట్టడంతో ఒక భారతీయుడు మృతిచెందాడు.

దుబాయ్: ఒమన్ సముద్ర తీరంలో ఘోరం జరిగింది. భారీ చమురు ట్యాంకర్‌ను పేలు డు పదార్థాలతో నింపిన మరో పడవ ఢీకొట్టడంతో ఒక భారతీయుడు మృతిచెందాడు. మిగతా 2లో

## ఇరాన్‌పై మరింత భీకర దాడులు చేస్తాం: ట్రంప్ హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కు వార్నింగ్ ఇచ్చారు.

ఇరాన్‌పై మరింత భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కు వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌పై మరింత భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు.తమ జోలికి వచ్చిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని మిగతా 2లో

## సోషల్ మీడియా క్రియేటర్ల కష్టం దోపిడీ




- మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియా క్రియేటర్ల కష్టాన్ని దోచుకుంటున్న సంస్థలపై తీవ్ర ఆరోపణలు చేశారు.
- సోషల్ మీడియా దిగ్గజ సంస్థలు భారతీయ క్రియేటర్ల కష్టాన్ని దోచుకుంటున్నాయని, కంటెంట్ క్రియేటర్లు రాత్రింబవళ్లు శ్రమించి వీడియోలు, సమాచారాన్ని రూపొందిస్తుంటే, ఆ కష్టం ద్వారా వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం సదరు సంస్థలే గడించడంపై ఆయన మండిపడ్డారు.
- ముఖ్యంగా ఆదాయ పంపిణీలో పారదర్శకత లేదని, అంతర్జాతీయ సంస్థలు భారతీయ ప్రతిభను తక్కువ ధరకు వినియోగించుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియా క్రియేటర్ల కష్టాన్ని దోచుకుంటున్న సంస్థలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సోషల్ మీడియా దిగ్గజ సంస్థలు భారతీయ క్రియేటర్ల కష్టాన్ని మిగతా 2లో

గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని క్షేమంగా

# వెనక్కి తీసుకురండి

**ముగిసిన చంద్రబాబు - పవన్ భేటీ**

**విమానాశ్రయాలు తెరుచుకునే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి**

**ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో సీఎం సమీక్ష**

గ్రామీణాభివృద్ధి, టీటీడీ వివాదాలపై ప్రధానంగా చర్చ

విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు

బాధితుల కోసం 24/7 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్


జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు కీలకంగా భేటీ అయ్యారు. సుమారు 2 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, జల్ జీవన్ మిషన్, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం, వాటి నిర్వహణపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది.

మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ వాసులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు

మంగళగిరిలో హనుమాన్ ప్రాజెక్టు కార్యక్రమం పూర్తయిన వెంటనే పవన్ కల్యాణ్ ఉండవల్లిలో ఉన్న సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిశారు.

సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో చిక్కుకున్న ప్రయాణికులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సీఎం సూచించారు.




గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ను పక్కన పెట్టేసిందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని మళ్లీ గాడిలో పెట్టి.. అన్నిగ్రామాల్లో సురక్షితమైన తాగునీరు అందించాలని నిర్ణయించారు.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు కీలకంగా భేటీ అయ్యారు. మంగళగిరిలో హనుమాన్ ప్రాజెక్టు కార్యక్రమం పూర్తయిన వెంటనే పవన్ కల్యాణ్ ఉండవల్లిలో ఉన్న సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిశారు.సుమారు 2 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై సుదీర్ఘంగా మిగతా 2లో

## డ్రైవర్లు కాదు.. వీరు మన సంస్కృతికి వారధులు!



- సమ్మిళిత స్ఫూర్తి.. మహిళా సారథి
- ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం.. రాపిడో భాగస్వామ్యంతో 'గైడ్-కమ్-డ్రైవర్' శిక్షణ
- సాధారణంగా ఆటో, క్యాబ్ ఎక్కితే గమ్యస్థానానికి చేర్చడం మాత్రమే డ్రైవర్ పని. కానీ, ఇకపై విజయవాడ వీధుల్లో మీరు ఎక్కే ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ మీకు కేవలం డ్రైవర్ మాత్రమే కాదు.. మన చరిత్రను వివరించే ఒక అద్భుతమైన గైడ్ కూడా!

సాధారణంగా ఆటో, క్యాబ్ ఎక్కితే గమ్యస్థానానికి చేర్చడం మాత్రమే డ్రైవర్ పని. కానీ, ఇకపై విజయవాడ వీధుల్లో మీరు ఎక్కే ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ మీకు కేవలం డ్రైవర్ మాత్రమే కాదు.. మన చరిత్రను వివరించే ఒక అద్భుతమైన గైడ్ కూడా! కేవలం ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లను, మన సంస్కృతిని వివరించే 'రాయబారులుగా' మార్చడమే మిగతా 2లో

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబుదే

**ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలి**

సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ

ఎన్డీయే ప్రభుత్వం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

మహిళ భద్రత సమాజ భద్రతకు మూలస్తంభం

మహిళా భద్రత వారోత్సవాల సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.



మహిళా భద్రత వారోత్సవాల సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మిగతా 2లో

## మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు



అనుమానాలకు తావిస్తున్నాయి..

సూర్యాపేట జిల్లాలోని మైనింగ్ బ్లాక్‌ల ఈ-వేలం ప్రక్రియలో తీవ్రమైన అక్రమాలు, విధానపరమైన లోపాలు, చట్ట ఉల్లంఘనలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు

ఈ వ్యవహారంపై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపి, వివాదాస్పద టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

సూర్యాపేట జిల్లాలోని మైనింగ్ బ్లాక్‌ల ఈ-వేలం మిగతా 2లో

## కూటమి నేతల అండతో భూకబ్జాలు పెరిగిపోయాయి


**పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలి**

భూములను దోచుకుంటున్నారు

భూములను కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదు

కూటమి నేతల అండతో భూకబ్జాలు పెరిగిపోయాయని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు.

అనకాపల్లిలో ఆలయ భూమి కబ్జాను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ నిర్వహించింది.



కూటమి నేతల అండతో భూకబ్జాలు పెరిగిపోయాయని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. అనకాపల్లిలో ఆలయ భూమి కబ్జాను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ నిర్వహించింది. మిగతా 2లో

## 'రాష్ట్ర ప్రభుత్వమే నేరాల్ని ప్రోత్సహిస్తుంది'



- కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు
- రాష్ట్ర ప్రభుత్వమే నేరాల్ని ప్రోత్సహిస్తుందని ధ్వజమెత్తారు.
- బుగ్గన.. జోగి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు.

కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వమే మిగతా 2లో

మనుషులకీ వన్య ప్రాణులకీ మధ్య సంఘర్షణ

# నివారణకు 'హనుమాన్'

**అటవీ శాఖను బలోపేతం చేస్తున్నాం**

**బాధ్యతగా వన్యప్రాణి సంరక్షణ: డిప్యూటీ సీఎం పవన్**

**గ్రామ స్థాయిలో 'వజ్ర' బృందాలను సిద్ధం చేస్తున్నాం**

**పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాం**

**ఏఐ సహాయంతో వన్యప్రాణుల కదలికలు**

100కు పైగా హనుమాన్ వాహనాలకు ప్రారంభోత్సవం

అటు వన్యప్రాణులు, ఇటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల సంరక్షణ హనుమాన్ ఫౌండేషన్ ప్రధాన కర్తవ్యం

అటవీ సరిహద్దు గ్రామాల ప్రజల రక్షణ, జీవనోపాధి కల్పనకు చర్యలు

కట్టుదిట్టంగా వన్యప్రాణి సంరక్షణ చర్యలు

విజయవంతంగా కుంకీ ఆపరేషన్స్

హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు

రాష్ట్రంలో అటవీ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన 'ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం' వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పర్యావరణ వేత్తలకు, జంతు ప్రేమికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

అటవీశాఖ పనితీరును మెరుగుపరిచేందుకు 'హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు' ఆధ్వర్యంలో అటవీశాఖకు వాహనాలు, ప్రత్యేక అంబులెన్స్‌లను పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అందజేశారు.

హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు.



రాష్ట్రంలో అటవీ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మిగతా 2లో

## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగు వారికి టీడీపీ అండగా ఉంటుంది




- పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న టీడీపీ హైకమాండ్
- ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ ద్వారా బాధితులకు ఆహారం మరియు వసతి
- కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటూ చర్యలు
- బాధితుల కోసం 95500 57623, 79978 26882 హెల్ప్‌లైన్ నెంబర్లు మిగతా 2లో

# ప్రముఖ సినీ నటుడు

**అజయ్ ఘోష్ కి "కుర్రా కోటి సూర్యమ్మ స్మారక జీవన సాఫల్య**



పురస్కారం ఒంగోలు, నేటి శుభోదయ ::: శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సాహిత్య సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 18వ తేదీ ఉదయం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించే" శ్రీపరాభవ"నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలలో ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్ కితమ తల్లి గారి పేరిట కుర్రాకోటి సూర్యమ్మ స్మారక జీవన సాఫల్య పురస్కారం అందిస్తున్నట్లు సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా ఆహ్వాన కవి సమ్మేళనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అజయ్ ఘోష్ ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి ప్రకాశం జిల్లా బాపట్లలో జన్మించారు. వీరి తండ్రి పేరు ప్రత్తిపాటి ఆదినారాయణ. ఆయన ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు. స్వతంత్ర సమరయోధుడు అజయ్ ఘోష్ అనే పేరు తన కుమారునికి పెట్టుకున్నారు. అజయ్ ఘోష్ సినిమా రంగంలోకి రాకముందు ప్రజా జీవితంలో అనేక కష్టాలు పడి, ఉన్నతమైన లక్ష్యంతో కళా రంగంలో విజయాలు సాధించారని పేర్కొన్నారు. సమాజం పట్ల అజయ్ ఘోష్ కి ప్రత్యేక దృక్పథం ఉందన్నారు. తాను ఎంత ఎదిగినా సామాన్యుడి గానే భావిస్తారని చెప్పారు. 2004లో సిబిఐ ఆఫీసర్ అనే చిత్రం ద్వారా ఈయన సినీ రంగ ప్రవేశం జరిగిందని తెలిపారు. నాటక రంగం పట్ల కూడా ఆయనకి విశేషం మక్కువ ఉందన్నారు. రంగస్థలం మీద వివిధ పాత్రలు పోషించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. ఈ విధంగా సినీ ప్రస్థానం కొనసాగిస్తున్న సమయంలో సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన "పుష్ప " చిత్రంలో కొండారెడ్డి పాత్ర పాన్ ఇండియా స్థాయిలో ఆయనకి గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఈ విధంగా నాటక, సినీ, ప్రజాసేవలో తనదైన బాణితో ముందుకు సాగుతున్న ఆయనను జీవన సాఫల్య పురస్కారానికి తమ కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఫిబ్రవరి 18వ తేదీ జరిగే సభలో జిల్లా ప్రముఖుల చేతుల మీదుగా ఆయనకు ఈ జీవన సాఫల్య పురస్కారం అందజేయడం జరుగుతుందన్నారు. కవులు,కళాకారులు, తెలుగు భాషాభి మానులందరూ ఈ కార్యక్రమానికి హాజరై దిగ్విజయం చేయాలని కుర్రా ప్రసాద్ బాబు కోరారు.

# ఘనంగా తోట శ్రీ రాంజీ జన్మదిన వేడుకలు.



గోకవరం -నేటిసుబోదయ. :మాజీమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ముద్దుల తనయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగశ్ ప్రధాన కార్యదర్శి, ఉభయగోదావరి జిల్లాల స్టూడెంట్ విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజమాలతో సత్కరించి, కేక్ కటింగ్ చేయించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర సంగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాపవరపు వరప్రసాద్, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు రావుల సురేష్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కిరెడ్డి సుధాకర్, గొన్యాల కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాన్ని జెండాలా ఎగరెసిన త్యాగి చంద్రయ్య..!

**వైసీపీ రక్కసిమూకలు రక్తదాహం తీరనది..!**

**కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూళన..!**




మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి మార్చి 4;నేటి శుభోదయ :తెలుగుదేశం పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ప్రాణాలను సైతం త్యజించిన త్యాగి దివంగత తోట చంద్రయ్య అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఏపీ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లుపై సాగిన చర్చలో ఆయన మాట్లాడారు. 2021 లో మాచర్లలో టీడీపీ ఇంచార్జ్ గా తనను ప్రకటించగానే.., జరిగిన భారీ ర్యాలీ చూసిన వైసీపీ రక్కసి మూకలు ప్రతి మండలంలో పార్టీ నాయకులను చంపేందుకు పథకం రచించాయన్నారు. పిన్నెల్లి సోదర్ల అనుచరులు ఒక పథకం ప్రకారం హత్య చేశారని, తోట చంద్రయ్య పీకపై కత్తిపెట్టినా.. ఎక్కడ భయపడకుండా జై చంద్రబాబు అని ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. చంద్రయ్య మరణం బడుగు బలహీన వర్గాలను ఆలోచింపజేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వారి కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుందన్నారు. కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూళన..!కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూళనకు దోహదపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి అభిప్రాయపడ్డారు. పల్నాడులో అనాదిగా నెలకొన్న ఫ్యాక్షన్ రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక మార్గాలను అన్వేషిస్తున్నరన్నారు. తోట చంద్రయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ఆయన కుమారుడికి ఉద్యోగం ఇచ్చి, ఫ్యాక్షన్ లో ఊభిలో పడకుండా కాపాడారని ప్రసంశించారు. పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లుకు అసెంబ్లీ, కేబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామమన్నారు. ఈ బిల్లుతో ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకునేందుకు ఏ ఒక్కరూ మొగ్గు చూపరని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దళితుల భూములను పరిరక్షిస్తాం ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 4 ;నేటి శుభోదయ :రాష్ట్ర వ్యాప్తంగా అన్యక్రాంతమైన దళితుల భూములను పరిరక్షిస్తామని ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం స్పష్టం చేశారు. బుధవారం పట్టణానికి చెందిన ఎస్సీ మహిళా మాచర్ల మరియమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక ఖాదీ= డిగ్రీ కళాశాల పరిశర ప్రాంతంలో సర్వే నెం.1053-18/దీ2 భూమిని కమిషన్ పరిశీలించింది. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ రికార్డులను పరిశీలించడం జరిగింది. స్థానిక కేసీపీ గెస్ట్ హౌస్ నందు దళితుల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి, పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్లకు చెందిన మరియమ్మ, ఇతరులు కలిసి, వారి వ్యవసాయ భూమిని స్థానిక ఖాదీ= డిగ్రీ కళాశాలకు చెందిన భూమిగా నమోదు చేసి, నిషేధిత భూముల జాబితాలో చేర్చారని ఆరోపిస్తూ కమిషన్‌ను ఆశ్రయించారన్నారు. వారి ఫిర్యాదు మేరకు మాచర్ల పట్టణంలో పర్యటించామన్నారు. ఆ భూమిని పరిశీలించి, రెవిన్యూ అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. అనంతరం కేసీపీ గెస్ట్ హౌస్ నందు స్వీకరించిన అర్జీలను పరిశీలించి, తక్షణమే పరిష్కారించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, పట్టణ సీఐ వెంకట రమణ, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా పలువురు అధికారులు కమిషన్ మెంబర్ ను ఘనంగా సన్మానించారు.

# హెల్మెట్ ధరించండి, జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి

**- జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ అభినందనీయం**

**రవికాంత్ రమణ సేవలు అభినందనీయం**

**జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో**

**ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్**

**జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా**

**మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ**

**- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగా రెడ్డి**





అనంతపురం, నేటి శుభోదయ ::: వర్కింగ్ జర్నలిస్టు లందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్ల ను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. మచ్చ రామలింగారెడ్డి నిత్యం జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని, తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగు నింపాలని మంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ మాట్లాడుతూ తన ట్రస్టు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్, షాకీర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొదట ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకట రమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శ్రీరామచంద్రుడు పెళ్ళికొడుకు అయిన వేళ!..

**అందాల రామునికి అపురూప జానకికి!..**

**పెళ్లి కుమారుడిగా శ్రీ రామ చంద్రుడు!..**



పెళ్లికూతురిగా జానకీదేవి!.. వి.ఆర్.పురం,మార్చి4(నేటి శుభోదయ ప్రతినిధి) :శ్రీరామచంద్రుడే పెండ్లికొడుకు, శిరులొలికే సీతమ్మేపెళ్ళికూతురు, అందాల రాముని,పెళ్లికుమారునిగా, అపురూపజానకిని పెళ్లికూతురుగా చేసినశుభదినం బుధవారం, మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శబరి, గోదావరి సంఘమితీరంలో శ్రీరామగిరిగ్రామంవద్దగల ఎతైన కొండపైన వెలసియున్న శ్రీసుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయంవద్ద, ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల హర్షధ్వానాలమధ్య ఘనంగా నిర్వహించారు. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిరోజున,శాస్త్రోత్తంగా ప్రతీ ఏటా ఈవేడుకను నిర్వహిస్తారు, మంగళవారం, చంద్రగ్రహణం రావటంతో, మరుసటి రోజుబుధవారం, ఆలయప్రధాన అర్చకులు సౌమ్యత్రి పురుషోత్తమాచార్యులు, వేద మంత్రాలతో శ్రీరామచంద్రస్వామిని పెళ్ళికొడుకుగా, సీతమ్మతల్లిని పెళ్లికూతురును చేశారు.అనంతరం అందాల రామునికి, అపురూప జానకి,లకు వసంతోత్సవాన్ని, డోలోత్సవాన్ని, ఉయ్యాలసేవ తదితర కార్యక్రమాలనుభక్తుల హర్షధ్వానాల మధ్య కనువిందుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారాముల పెళ్ళికొడుకు,పెళ్ళికూతురు మహోత్సవం సందర్భంగా మండలంలోని భక్తజనులు అందరూవేకుజామున "శబరి" "గోదావరి" సంఘమతీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీరామగిరి గ్రామంలోని రాములవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, అనంతరం ఈ మహోత్తరకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమం సందర్భంగా ప్రధాన అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ భక్తుల రామ నామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా రామయ్యను పెళ్ళికొడుకుగాను,సీతమ్మను పెళ్లికూతురుగాను,చేసి ఈకార్యక్రమాన్ని కన్నులపండువగ నిర్వహించారు.రక్తికట్టించారు. ఆలయంవద్దకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను పంచారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమితి పురుషోత్తమా చార్యులు,శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్, పెందుర్తి సుదర్శన్ రావు, మాట్లాడుతూ శ్రీరామచంద్ర స్వామిని పెళ్ళికొడుకుగాను, సీతమ్మ తల్లి కూతురుగాను, చేయటంపూర్వకాలంనుండి వస్తున్నఆచారమని,ఈరోజునపెళ్లి స్వామివారినికొడుకుగాను, సీతమ్మతల్లిని,పెళ్లికూతుర్ని చేసి పెళ్లిపనులను ప్రారంభిస్తారని, "పందిరిరాటలు" వేయటం,ఆలయానికి వెల్లలువేయటంతదితర కార్యక్రమాలనుఈరోజునే చేస్తామనిఆయన తెలిపారు.శ్రీ రామచంద్రుడిని,జానకీదేవిని పెళ్లి కొడుకు పెళ్లి కూతురిని చేసే అద్భుతమైన భాగ్యం జె.కె. అగ్రి సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్ వారికి) బొప్పెన వేణు గోపాల్,జయలక్ష్మి, దంపతులకు దక్కిందని ఆయన వివరించారు.వారు ఏనాడు చేసుకున్న పుణ్యఫలమో, నని చైర్మన్ సుదర్శన్ రావు,తెలిపారు .ఈ అద్భుతమైన కార్యక్రమంలో, ఎర్రంనేని బ్రహ్మజీ,అరుణ దంపతులు, ఏ.ఎస్.డి .ఎస్, సంస్థ చైర్మన్ ఉండవల్లి గాందీబాబు, దంపతులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాజీ జడ్పీ. టి. సి, ముత్యాల రామారావు, దంపతులు, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, దంపతులు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముత్యాల చంద్రశేఖర్,దంపతులు,శ్రీరామగిరి దేవస్థానం మాజీ చైర్మన్ ఆచంట శ్రీనివాసరావు,దంపతులు శ్రీరామగిరి ఉప సర్పంచ్ గుండెపూడి లక్ష్మణ్ రావు,దంపతులు,కమ్మచిచ్చు సత్యనారాయణ, దంపతులు, బాగుల అంజన్ రావు,దంపతులు సీనియర్ నాయకులు శ్రీరాముని భక్తులు సవలం రాజేంద్రప్రసాద్, బురకా కన్నారావు, జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ముత్యాల సత్యనారాయణ,కోట్ల శ్రీనివాసరావు, ముత్యాల రాంబాబు, దుర్గారావు, ఎటపాక, కూనవరం, మండలాల భక్తులు భారీగా తరలివచ్చారు. ఈఅద్భుతమైన కార్యక్రామాన్ని వీక్షించారు.శ్రీరామగిరి గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.



# ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం

**విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల కోసం కేటాయించిన నిధుల్లో ఖర్చు చేసింది కేవలం 18 శాతమే**

**నిలిచిపోయిన వైద్య కళాశాలల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం తక్షణమే రూ. 787 కోట్లు విడుదల చేసింది**

**-11 మెడికల్ కాలేజీల పూర్తికి రూ. 11,000 కోట్లు అవసరం. పి పి పి మోడల్ ద్వారానే ఇది సాధ్యం**

**--పి పి పి అంటే ప్రైవేటీకరణ కాదు భూమి, సీట్లు, ఫీజు నియంత్రణ ప్రభుత్వం వద్దే ఉంటాయి**

**-=గన్నవరం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 65 వేల మందికి ఉచిత రక్త పరీక్షలు చేయించాం**

**--గన్నవరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ట్రామా సెంటర్ ఏర్పాటు చేయండి**



విజయవాడ, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు . బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆరోగ్య శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పి. పి. పి ) మోడల్‌ను సమర్థించారు. కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్య రక్షణ కల్పించాలనే యూనివర్సల్ హెల్త్ కవరేజ్ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన కొనియాడారు. కేవలం ఇన్సూరెన్స్ పథకాలే కాకుండా, నాణ్యమైన వైద్యులు, అత్యాధునిక ఆసుపత్రులు, సమర్థవంతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నప్పుడే ప్రజలకు నిజమైన భరోసా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ, కేవలం పేపర్ మీద ప్రకటనలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కాలేజీల నిర్మాణం కోసం 8,480 కోట్లు అవసరమని అంచనా వేసి, కేవలం 1550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మిగిలిన 6,152 కోట్లు ఖర్చు చేయకుండా కాలేజీలను గాలికి వదిలేసి, మరోవైపు సలహాదారులకు 650 కోట్ల రూపాయలు, రిషికొండ ప్యాలస్ నిర్మాణానికి వందల కోట్లు ఖర్చు చేయడం వారి ప్రాధాన్యతలను తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన మెడికల్ కాలేజీల అభివృద్ధి కోసం 787 కోట్లు విడుదల చేసిందని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధతకు నిదర్శనమని వెంకట్రావ్ పేర్కొన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో 2019-24 మధ్య 5,500 కోట్లు ఖర్చు చేసి 17 మెడికల్ కాలేజీలను ఆపరేషన్‌లోకి తెచ్చారని, ఫైనాన్షియల్ సస్టైనబుల్ మోడల్‌ను వారు అనుసరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిపోయిన 11 వైద్య కళాశాలలను పూర్తి చేయడానికి 11,000 కోట్లు, వాటి వార్షిక నిర్వహణ కోసం ఏటా 2700 కోట్లు అవసరమవుతాయని, పదేళ్ల కాలంలో దాదాపు 27,500 కోట్లు వెచ్చించే ఆర్థిక పరిస్థితి రాష్ట్రానికి లేనందునే దూరదృష్టితో పీపీపీ మోడల్‌ను ఎంచుకున్నామని ఆయన వివరించారు. పీపీపీ మోడల్ అనేది కొత్తదేమీ కాదని, మణిపాల్ కస్తూరిభాయ్ మెడికల్ కాలేజ్, రామచంద్ర మెడికల్ కాలేజ్, అమృత ఇన్స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థలు దశాబ్దాలుగా ఇదే పద్ధతిలో నడుస్తున్నాయని తెలిపారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ఎన్నో రాష్ట్రాలు ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాయని, అవగాహన లేకుండా వైసీపీ నేతలు సంతకాల సేకరణ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. పీపీపీ విధానంలో భూమి ప్రభుత్వం వద్దే ఉంటుందని, సీట్ల కేటాయింపు, ఫీజు నియంత్రణ, రిజర్వేషన్ పాలసీలు అన్నీ ప్రభుత్వ పర్యవేక్షణలోనే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, పనుల్లో వేగం పెరిగి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా తన నియోజకవర్గం లో రోడ్డు ప్రమాదాల బారిన పడి అనేక మంది మరణిస్తున్నారని వారిని ఆదుకోవడానికి ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ఒక డయాలిసిస్ సెంటర్‌ను కేటాయించాలని మంత్రిని కోరారు.తన నియోజక వర్గంలో 65 వేల మందికి సిహెచ్సి పిహెచ్సి సెంటర్ ల ఆధ్వర్యం లో ఇంటి వద్దే రక్త పరీక్షలు నిర్వహించమని అలానే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి వద్దే రక్త పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛరథం పథకం విజయవంతానికి పంచాయతీ అధికారులు కృషి చేయాలి


**-డిప్యూటీ ఎం. పి. డి. ఓ. వంగా శ్రీనివాస్**




పెదపారుపూడి, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): మండలంలో స్వచ్ఛరథం పథకం విజయవంతం అయ్యే విధంగా గ్రామాల్లో ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించడానికి పంచాయతీ అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకువాలని పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల ప్రధాన కేంద్రం పెదపారు పూడిలో స్వచ్ఛరథం ను ఆయన సందర్శించి సిబ్బందికి సూచనలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 1 వ తేదీన మండలంలోని భూషణ గుళ్ల గ్రామం నుండి స్వచ్ఛరథం నెలవారీ షెడ్యూల్ మొదలయ్యిందని అన్నారు. షెడ్యూల్ దాఖలా ఆయా పిడిఓ లు గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా మరియు సామాజిక మాధ్యమాల ద్వారా గ్రామ ప్రజలకు తెలిసే విధంగా చెయ్యాలని అన్నారు. పాత కాగితాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిల్స్, గాజు సీసాలు, పాత ఇనుము సామాను, ఈ వేస్ట్ వస్తువులు, నూనె డబ్బాలు వంటి పొడి చెత్త గ్రామస్థులు వారి వారి ఇంటి వద్ద భద్రపరచుకుని స్వచ్ఛ రథం వచ్చినప్పుడు అందిస్తే.. ఆయా రకాల వారీ తూకం వేసి నిర్దేశిత రేట్ల ప్రకారం విలువ కట్టి ఆ మేరకు నిత్యావసర వస్తువులు స్వచ్ఛ రథం నుండి పొందవచ్చని శ్రీనివాస్ తెలిపారు. దీంతో గ్రామాలు చెత్త రహితంగా ఉండడంతో పాటుగా ప్రజలకు ఆర్థిక లబ్ది పంచాయతీకి పర్యావరణ రక్షణ సాధ్యం అవుతుందని అన్నారు. తాను రచించి గానం చేసిన స్వచ్ఛ రథం పాట రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించబడడం ఆనందంగా ఉందని, పాట వ్రాయడానికి ప్రోత్సహించిన జిల్లా పంచాయతీ అధికారి, మండలంలో పూర్తి సహకారం అందిస్తున్న ఎంపీడీఓకి ధన్యవాదాలు తెలిపారు.

## కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బిజెపి సీనియర్ నేత 'నీరుకొండ వీరన్న చౌదరి' ప్రత్యేక పూజలు..!

– స్వామివారి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసిన ఎమ్మెల్యే 'బత్తుల'కు, అర్చకులు, అధికారులకు గ్రామస్తులకు అభినందనలు... – వీరన్న చౌదరి



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);శతాబ్దాల చరిత్ర కలిగిన స్వయంభు కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, సీనియర్ నేత నిరుకొండ వీరన్న చౌదరి బుధవారం సాయంత్రం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు వీరన్న చౌదరికి ఆలయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. వీరన్న చౌదరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగాయని హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా స్వామివారి రథోత్సవం.. ఇతర ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా జరగడం ఆనందకరమని పేర్కొన్నారు. కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవాలు విజయవంతంగా కొనసాగడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కు శుభ అభినందనలు తెలియజేశారు. అలాగే అన్ని విధాల సహకరించిన దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఐదు రోజులపాటు యాత్రికులు, భక్తులకు రెండు పూటలా అన్నదానాలు నిర్వహించిన 'రెడ్డి పంతులు సత్రం' నిర్వాహకులకు, గ్రామస్తులకు ఈ సందర్భంగా వీరన్న చౌదరి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్లమిల్లి సుబ్బారావు, నరసాపురం అనిల్ చౌదరి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తగరంపూడి గణపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా కలెక్టర్, ఎస్పీని అవమానించిన ఐఏఎస్ కార్తికేయను విధులు నుంచి తప్పించాలి



మచిలీపట్నం, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్న కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీని, శాంతి భద్రతల పరిరక్షణలో ముందస్తులో ఉన్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ను గన్నవరం ఎయిర్పోర్ట్ లో అవమానించిన ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ ఐఏఎస్ ను తక్షణమే విధుల నుంచి తప్పించి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. బుధవారం మచిలీపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్తికేయ చర్యలను బాలాజీ తీవ్రంగా ఖండించారు. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బాలాజీ సూచించారు. జిల్లా కలెక్టర్ డ్రెస్ కోడ్ గురించి మాట్లాడే హక్కు కార్తికేయకు లేదని బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ కు కొరియర్ లో బూట్లు పంపడం కార్తికేయ అహంభావానికి పరాకాష్ట అని బాలాజీ అన్నారు. ప్రతిరోజు అన్ని రంగాలలో జిల్లాలో అభివృద్ధి పదంలో నడిపిస్తున్న నిజాయితీ అధికారి డీకే బాలాజీ అని అన్నారు. జిల్లా ఎస్పీగా పదవి స్వీకరించిన నాటి నుండి జిల్లాలో శాంతి బద్రతలను కాపాడుతూ ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇస్తున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ను అవమానించడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. కార్తికేయ అసభ్యకర పదజాలం జిల్లా ప్రజలను అవమానించినట్లేనని బాలాజీ అన్నారు తక్షణమే కార్తికేయ బేషరతుగా జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ కు క్షమాపణలు చెప్పాలని, కార్తికేయను పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బాలాజీ డిమాండ్ చేశారు.

## నెక్సా ఈ విటారా' ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

--పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ కారులు మరిన్ని అందుబాటులోకి రావాలి: ఎమ్మెల్యే రాము




గుడివాడ, మార్చి 4 లో అజయ్ నారగాని - నేటి శుభోదయ ): దేశీయంగానే తయారైన ఈ విటారా కారు భారతదేశంలోనే కాకుండా,యూరప్, జపాన్ దేశాలకు కూడా ఎగుమతి అవుతుండడం మంచి విషయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని నెక్సా కార్ షోరూంలోని మారుతీ సుజికి నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ వాహనం నెక్సా ఈ విటారా ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని, అత్యాధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము షోరూమ్ నిర్వాహకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సిసిఎస్ సిఐ రవణమ్మ, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, నెక్సా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి శ్యాంబాబు, గుడివాడ షోరూం మేనేజర్ పవన్ కుమార్, విజయవాడ షోరూమ్ మేనేజర్ రవితేజ, షోరూం సిబ్బంది పలువురుకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి ముగ్గురు విద్యార్థుల మృతి

-హోలీ రంగులు కడుక్కోవడానికి వెళ్లినప్పుడు ఘటన



గన్నవరం, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిక్కవరం శివారు కంద్రికలో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోళ్ల మోహన్సాయి (16), ముచ్చు వెంకట జోసఫ్ (16), దుప్పుల వినయ్కుమార్ (12) గొల్లనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోలీ రంగులు చల్లుకుని తర్వాత శుభ్రం చేసుకునేందుకు సుందరి చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడ్డారు. ఎంతసేపటికీ రాకపోవడంతో రాత్రి 7 గంటల సమయంలో తల్లిదండ్రులు ఆరా తీయగా చెరువు వద్దకు వెళ్లినట్లు గ్రామస్థులు చెప్పారు. చెరువులో గాలింపు చేపట్టగా తొలుత వినయ్కుమార్, వెంకట జోసఫ్ మృతదేహాలను, రాత్రి 10:30 గంటలకు మోహన్సాయి మృతదేహాన్ని గుర్తించారు. కుమారులు కళ్లముందు విగతజీవులుగా పడి ఉండడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది.

## లీజుకు కంబాల రంగయ్య సత్రం స్థలం

బాపట్ల నేటి శుభోదయ మార్చి 4:పట్టణంలోని శృంగారపురంలోని శ్రీ కంబాల రంగయ్య సత్రం కు సంబంధించిన 44న్నారా సెట్ల ఖాళీ స్థలాన్ని లీజికి ఇవ్వడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన భీమవారిపాలెం లో గల శ్రీ కంబాల రంగయ్య సత్రం నందు శృంగారపురంలోని సర్వేనెంబర్ 975/14 లోని 11న్నారా సెంట్లు, 976/12లోని 32సెంట్లు,మొత్తం 44న్నార సెంట్లు స్థలంకు 11 సంవత్సరాల కాల పరిమితికి లీజుకు బహిరంగ వేలం వేస్తున్నామన్నారు. ఈ లీజు ఇ- టెండర్ -సిల్డ్ టెండర్ - బహిరంగ వేలాన్ని 10వ తేదీ ఉదయం 10 గంటలకు రంగయ్య సత్రంలో జరుపుతున్నామన్నారు. మరిన్ని వివరాలకు నందు పొందడంతో పాటు కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## బాపట్లలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుల పర్యటన ఘనంగా సత్కరించిన జనసేన నాయకులు దళితుల సమస్యల పరిష్కారానికి కమిషన్ నిరంతరం కృషి చేస్తుంది.

సభ్యులు గౌతమ్ రాజు, సీతారాం.

మర్యాదపూర్వకంగా కలిసిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్.



బాపట్ల నేటి శుభోదయ మార్చి 4:రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు గౌతమ్ రాజు, సీతారాం బుధవారం బాపట్ల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బాపట్ల తహశీల్దార్ కార్యాలయంలో వారిని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ సభ్యులకు దుశ్శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు గౌతమ బుద్ధుని విగ్రహం అందజేసి ఘనంగా సత్కరించారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ మాట్లాడుతూ; రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాపట్లకు విచ్చేసిన గౌతమ్ రాజు, సీతారాం ని కలవడం సంతోషంగా ఉందన్నారు.



అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, వారికి రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన హక్కుల రక్షణకు కమిషన్ పెద్దపీట వేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని దళితుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు గౌతమ్ రాజు, సీతారాం మాట్లాడుతూ ; రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సామాజిక వర్గాలపై జరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టడంతో పాటు, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి దళిత బిడ్డకు చేరేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ పర్యటనలో స్థానిక అధికారులతో కలిసి ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించే విషయంలో అధికారులు జాప్యం చేయకూడదని కమిషన్ సభ్యులు సూచించారు.

## కోరుకొండ నూతన తహశీల్దార్ గా శ్రీమతి డి. సుగుణ భాద్యతలు స్వీకరణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల నూతన తహసీల్దార్ గా శ్రీమతి డి.సుగుణ బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఎంతవరకు రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ.ఓ.గా పనిచేసి ఆమె కోరుకొండ తహసీల్దార్ గా ఫుల్ అడిషనల్ ఛార్జితో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్త తహసీల్దార్ డి. సుగుణ ను మండలానికి చెందిన రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, ఇతర సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన సుస్వాగతం ఎన్టీఆర్ జిల్లా కోనేరు రంగారావు అగ్రికల్చర్ రిఫార్మ్స్ కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బదిలీపై వెళ్లారు.

## విద్యార్థినులు ప్రమాద సమయంలో ఎలా రక్షించుకోవాలో కరాటే ద్వారా అవగాహన

--టూ టౌన్ సి. ఐ. హనీష్




గుడివాడ, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): విద్యార్థినులు ప్రమాద సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలి, ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై కరాటే ద్వారా ప్రాక్టికల్గా ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించడం జరిగిందని టూ టౌన్ సి. ఐ. జె. ఆర్. కె. హనీష్ అన్నారు. బుధవారం టూ టౌన్ పోలిసుల ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు బాలికల పాఠశాలలో విద్యార్థినుల కోసం ప్రతేక అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.అలాగే మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించి, అవసరమైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. టూ టౌన్ ఎస్. ఐ. శిరీష మాట్లాడుతూ శక్తీ టీమ్-2 సభ్యులు విద్యార్థినులకు సెల్ఫ్ డిఫన్స్ లో భాగంగా కరాటే శిక్షణ ఇచ్చారు. కరాటే ద్వారా ప్రాక్టీకల్ గా ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించడం జరిగిందనారు.

## పేకాట శిబిరం పై దాడి

11మంది అరెస్ట్, నగదు స్వాదీనం

--గుడివాడ వన్ టౌన్ సి. ఐ. కొండపల్లి శ్రీనివాస్



గుడివాడ, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాపల మార్కెట్ సమీపంలోని వినాయకుని గుడి సందులోమంగళవారం అర్ధరాత్రి సమయం లో పేకాట ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం అందిన మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ తమ సిబ్బంది సహాయంతో సదరు ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా జూదం ఆడుతున్న 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు రూ.13,670ల నగదు, 52 పేక ముక్కలను స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంగా సిఐ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులకు శుభవార్త

–ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. ఎస్కార్ట్కు 50 శాతం రాయితీ.




విజయవాడ, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు శుభవార్త చెప్పింది.ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం వారికి కల్పించింది. దివ్యాంగులతో ఎస్కార్ట్గా వచ్చేవారికి కూడా టికెట్ ధరలో 50 శాతం రాయితీ కల్పించనున్నారు. దివ్యాంగుల సంక్షేమం, సామాజిక సమగ్రతను బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఇంద్రధనుస్సు" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనుంది. ఎ. పి. ఎస్. ఆర్. టి. సి.విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ ఉచిత రవాణా సౌకర్యం ఆర్. పి. డబ్లు యు యాక్ట్ 2016 సెక్షన్ 2 (జెడ్ సి ) కింద నిర్వచించబడిన దివ్యాంగులకు వర్తిస్తుంది. ఏ బస్సుల్లో ప్రయాణం ఉచితం దివ్యాంగులు క్రింది 5 కేటగిరీల బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు: సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అంతేకాదు.. వారికి ఎస్కార్ట్గా వచ్చేవారికి 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రభుత్వం పేర్కొంది.మార్చి 18, 2026న ముఖ్యమంత్రి నారా చంద్రరబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పథకం అధికారికంగా ప్రారంభించబడుతుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వస్తుంది. దివ్యాంగుల సామాజిక భాగస్వామ్యాన్ని పెంచడం, వారికి సులభమైన రవాణా సౌకర్యం కల్పించడం ఈ నిర్ణయంతో ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుంది.

## ఐడియాస్,సద్గురువు సాయి,అమ్మ ఆశ్రమం,శ్రీ రమణ మహర్షి ఆశ్రమం లకు,కూరగాయలు,ఆకుకూరలు వితరణ.




ఎన్టీఆర్ జిల్లా,మార్చి04(నేటి శుభోదయ):రైతు బజార్,రైతులు కూరగాయలు ఆకుకూరలు వితరణ,తిరువూరు రైతు బజార్ లో కూరగాయల వ్యాపారులు,గోదా కేశవ 19 వ వార్డు టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో తిరువూరులోని అనేక ఆశ్రమాలు,ఐడియాస్,సద్గురువు సాయి,అమ్మ ఆశ్రమం,శ్రీ రమణ మహర్షి ఆశ్రమం లకు,కూరగాయలు,ఆకుకూరలు వితరణ చేశారు.వితరణ చేసిన దాతలు,గోదా కేశవ,వేముల శిరీష,గోదా హరికృష్ణ,ఈడే మధుబాబు,షేక్ యాకోబు,ఎం జ్యోతి,కొర్రముట్ల కొండ,పామర్తి గోపి,షేక్ మౌలాలి,టి సంగమేశ్వర రావు,ఏ శ్రీనివాస్ రావు,టి రాజా,వీరాస్వామి,ఆదిలక్ష్మి,గాడిచర్ల మారేశ్వర రావు,తిరువూరులోని ఆశ్రమం లకు,అన్నదానం నిమిత్తము టమాటాలు,బంగాల దుంపలు,మిర్చి,సొరకాయలు,వంకాయలు దానము చేశారు.సాయి సద్గురు వికలాంగుల ఆశ్రమం నిర్వాహకులు వెంకటేశ్వర్లు అమ్మ ఆశ్రమం నిర్వాహకులు రవిచంద్రన్ ఐడియాస్ ఆశ్రమం నిర్వాహకులు భగవాన్ శ్రీ రమణ మహర్షి ఆశ్రమం నిర్వాహకులు మణిరత్నం కూరగాయల దాతలకు ధన్యవాదములు తెలిపినారు.డైరెక్టర్ శౌరి,ఐడియాస్ స్టాఫ్,కేసరి రాజేశ్వరి,బొగ్గుల కోటి రెడ్డితెలిపారు.

## రైతు సోదరులకు అల్పాహారం ఏర్పాటుచేసిన గంగవరం సోదరులు



యాడికి మార్చి 04 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : శ్రీశ్రీశ్రీ లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎద్దులు బండలాగుడు పోటీలకు గుర్రపు స్వారీ చూడడానికి వచ్చిన స్వామివారి భక్తులకు రైతు సోదరులకు కీర్తిశేషులు గంగవరం రత్నం శెట్టి వారి కొడుకులు మనవళ్ళు దాదాపుగా వెయ్యి మందికి పైగా అల్పాహారము ప్రతి సంవత్సరం లాగానే ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ఉదయమే ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్, జీఎస్టీ రవితేజ, పవన్, రాజా, రూపేష్, రాజు ,వెంకట్, డాక్టర్ నవీన, రాజేశ్వరి, కీర్తి, రాకేష్ తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "మెగా రక్తదాన శిబిరం




కాకినాడ జిల్లా, జగ్గంపేట మార్చ్ 04 నేటి శుభోదయ :జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగం ఆద్యాపకులు పి.శ్రీనివాస రావు, కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా మరియు జబూణజ జశీషతీమ్షుతీఎ) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా సీపీడీసీ కార్యదర్శి "దేవరపల్లి సత్యనారాయణ మూర్తి (మూర్తి గారు), రిసోర్స్ పర్సన్ గా రోటరీ బ్లడ్ బ్యాంక్ నుండి విచ్చేసిన డా.పి. కామరాజు.పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ మరియు ముఖ్య అతిథి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు. మాట్లాడుతూ రక్త దానం అత్యున్నత మానవ సేవ అని పేర్కొన్నారు, ఒక యూనిట్ రక్తం అనేక ప్రాణాలను ద రక్షించగలదని, విద్యార్థులకు రక్తదానం యొక్క సామాజిక ప్రాముఖ్యతను వివరించి, యువత ముందుండి సేవాభావంతో




ముందుకు రావాలని ప్రేరేపించారు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని సూచించారు.అనంతరం ముఖ్య అతిథి దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను రక్షించే మహోన్నత సేవ అని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని అది మనుషుల నుండే లభిస్తుందని తెలిపారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తే రక్త కొరత సమస్య గణనీయంగా తగ్గుతుందని తెలియజేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక భాధ్యతను పెంపొందిస్తాయని, కళాశాల ప్రిన్సిపాల్ను అభినందిస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. రిసోర్స్ పర్సన్ డా.పి. కామరాజు రక్తదానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరంపై వివరించారు. రక్తదాతలకు సర్టిఫికెట్ మరియు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు ప్రతి దాతకు ఒక లక్ష రూపాయల బీమా రక్షణ కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వయంగా ముందుగా రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది. అలాగే సుమారు 29 మంది విద్యార్థులు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించిన జంతుశాస్త్ర విభాగాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ.ఏ, సి కో-ఆర్డినేటర్ డా. పి.వి.వి. సత్యా నారాయణ, కెమిస్ట్రీ అద్యాపకులు వి. మల్లికార్జున శర్మ , తెలుగు ఆధ్యాపకులు డా. డి.సత్యలత , గణిత ఆధ్యాపకులు సి.హెచ్.ఝాన్సీదేవి, ఫిజిక్స్ ఆద్యాపకులు వి. గోపాల కృష్ణ, కామర్స్ ఆద్యాపకులు డా.జి. సురేష్, పి.పద్మ శేఖర్ గమరియు కె.వెంకట రావు, హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీనుగారు, బోటని ఆధ్యాపకులు పి. నవీన, కంప్యూటర్ ఆద్యాపకులు వి.దేవి ప్రసన్న, ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5వ తేదీ గురువారం కొనసాగనున్న రాతి దూలం లాగుడు పోటీలు



యాడికి మార్చి 04 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న రాతిదూలం లాగుడు పోటీలు, గుర్రపు స్వారీ లను నిర్వహించారు. రాతి దూలం పోటీలకు 14జతల ఎద్దులు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు.బుధవారం 09జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. మిగిలిన 05జతల ఎద్దులకు గురువారం ఉదయం 07 గంటలకు పోటీ నిర్వహించనున్నామని తెలిపారు.05వ తేదీ గురువారం పోటీల అనంతరం విజేతలయిన వృషభాలకు బహుమతుల ప్రధానం జరుగును.రైతు సోదరులు,గ్రామస్తులు, బహుమతుల దాతలు, ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు..



## స్మశాన వాటికకు నిధులు కేటాయించండి మహాప్రభో

**జగ్గంపేట నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ**


**మరియు కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు**



కాకినాడ జిల్లా, జగ్గంపేట మార్చ్ 04 నేటి శుభోదయ :జగ్గంపేట మండలం గురప్పాలెం గ్రామంలో ఈరోజు అక్కడకు వెళ్లి విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ గుర్రంపాలెం గ్రామంలో దళితులకు కేటాయించిన స్మశాన వాటికకు సరైన సౌకర్యాలు లేక ఎవరైనా చనిపోతే ఇబ్బంది పడే పరిస్థితి ఆ గ్రామంలో నెలకొని ఉంది ఇటీవల కాలంలో ఆ గ్రామానికి సంబంధించి రెండు స్మశాన వాటికలు ఉండగా అగ్ర కులస్తులకు సంబంధించిన స్మశాన వాటికకు సీసీ రోడ్డు వేసి అలాగే ఖననం చేయడానికి షెడ్యూల్ కట్టడం కూడా జరిగింది అదే దళితులకు చూసుకున్నట్లయితే ప్రభుత్వం లో ఉండగా షెడ్డు కు పిల్లర్లు వేసి నిరుపయోగంగా వదిలేసిన ఇప్పటి వరకు కూడా దానికి బిల్లు పెట్టలేదు గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు ఇప్పుడు బిల్లులు పెట్టుకుని సిసి రోడ్డు వేసి షెడ్డు ను స్నానాలు చేయడానికి నీటి కులాయి ఏర్పాటు చేస్తున్నారు కానీ ఇక్కడ దళిత కులస్తులకు సంబంధించిన స్మశాన వాటికకు మాత్రం అలాగే ఉండిపోయింది ఎంత దారుణంగా ఉందో ఇట్టే తేటతెల్లంగా కనబడుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి దళితులకు సంబంధించినటువంటి స్మశాన వాటిక కు సౌకర్యాలు కల్పించాలని మధ్యలో ఆగిపోయిన షెడ్డును స్నానానికి నీటి సదుపాయాలు కల్పించాలని ఎన్నిసార్లు అధికారులను విన్నవించుకున్నా పూర్తి చేయడానికి ముందుకు రావడం లేదని అక్కడ ఉన్నటువంటి దళితులందరూ కూడా ఆవేదన చెందుతున్నారు దీనిపై జగ్గంపేట నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ మరియు కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు

## జగ్గంపేట సబ్ డివిజన్ లో పెరిగిన పంట సాగు విస్తీర్ణం...

**వ్యవసాయ శాఖ అధికారులను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 4నేటి శుభోదయ :ప్రస్తుత రబీ కాలంలో జగ్గంపేట సబ్ డివిజన్ లో గల గండేపల్లి జగ్గంపేట ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాల్లో రైతులు వివిధ రకాల పంటలు వరి, మొక్కజొన్న, శనగలు, మినువులు, పెసలు, నువ్వులు, పొగాకు సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఈ పంట నమోదు ద్వారా సాగు విస్తీర్ణాలు లెక్కించారు. మొత్తం సబ్ డివిజన్లో 27530 ఎకరాలలో పంట సాగు జరుగుతుంది అని గత రబీ లోని 19417 ఎకరాలతో పోలిస్తే సుమారు 8వేల ఎకరాలు విస్తీర్ణం పెరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ తెలియజేశారు. వరి, మొక్కజొన్న,శనగలు, మినువులు విస్తీర్ణం గణనీయంగా పెరగడం మరియు పంట నమోదు కూడా శాస్త్రీయబద్ధంగా చేయడం ద్వారా ఈ అభివృద్ధి కనబడిందని తెలిపారు. ఈ వివరాలన్నీ బుధవారం ఉదయం ఆయన అసెంబ్లీకి బయలుదేరే ముందు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి వివరాలను తెలియచేశామని ఆయన ఎంతో సంతోషించి వ్యవసాయ శాఖని సిబ్బందిని అభినందించారని తెలియజేశారు. ప్రస్తుతం గండేపల్లి మండలంలో శనగల కొనుగోలు కేంద్రం ఎల్లమెల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే రబీ వరి కొనుగోలు కేంద్రాలు కూడా గండేపల్లి మండలంలో మరో 10-15 రోజుల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి ప్రొక్యూర్మెంట్ సెంటర్లు కూడా సమయానికి ఏర్పాటు అవుతాయని తెలిపారు.

## వత్సవాయి మండలంలోని 31 మందికి

## 16,44,534 16 లక్షల 44 వేల 534 రూపాయలు

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు స్వయంగా**

**అందజేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి, మార్చి 4(బేతురంగా నేటి శుభోదయ)వత్సవాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది అనారోగ్య సమస్యల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకుని డిశ్చార్జ్ అనంతరం వచ్చిన మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువచ్చారు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు, బాధితుల తరఫున చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తులు పంపించి, ప్రత్యేక శ్రద్ధతో అనుమతులు పొందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సానుకూల దృష్టి, ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ఉన్న కట్టుబాటు వల్లే ఈ సహాయం అందిందని ఎమ్మెల్యే తెలిపారు. వత్సవాయి గ్రామంలోని మండల పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు గారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో, మొత్తం ₹16,44,534 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా బాధితులకు అందజేశారు అనంతరం గ్రామంలోని వత్సవాయమ్మ తిరణాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్రారంభించారు.బి ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశం. ఆర్థిక ఇబ్బందులతో ఎవరూ వైద్యం నుండి దూరం కావొద్దన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి బాధితుడికి తక్షణ ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటను కలిగిస్తోందని అన్నారు.మన వత్సవాయి మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.16,44,534 మంజూరు కావడం ముఖ్యమంత్రి గారి ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాం" అని తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గారు మరియు వివిధ హోదాలలో ఉన్న వివిధ గ్రామాల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వానికి సానుకూలతే ఉంది

**రాష్ట్రసమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**-జర్నలిస్ట్ ల ఛలో విజయవాడ**

**- జర్నలిస్టుల 14 సమస్యలను పరిష్కరించాలి**

**-అన్ని రాష్ట్రాల్లో మాదిరి జర్నలిస్ట్ లకు పెన్షన్ ఇవ్వాలి**







విజయవాడ, మార్చి 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): జర్నలిస్టుల పట్ల తమ ప్రభుత్వానికి సానుకూలతే ఉందని, వివిధ సందర్భాల్లో జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను చర్చిస్తుంటామని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తుంటామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కే పార్థసారథి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచీ చాలా పెద్ద సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు మహాత్మాగాంధీ రోడ్డు రాఘవయ్య పార్క్ సెంటర్ నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో "ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర నాయకులు తెలిపిన ఆయా సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకంలో అంతరం లేకుండా నిరవధికంగా కొనసాగేలా చూస్తానన్నారు. ఏడాదికి రెండుసార్లైనా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఐఎంఏ, పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి జర్నలిస్టులకు లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచి ఫలాలు అందేలా.. కార్యాచరణ ఆలోచిస్తామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ పథకానికి తాను వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు అందజేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు.. ఇంటి స్థలాల అభ్యర్థనను ప్రస్తావిస్తూ ఈ వరకే ఉన్న పథకంలో జర్నలిస్టుల్ని కలిపే విషయం సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల్ని ఖండించి తీరతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకున్నా.. మీడియాలో వస్తున్న వివిధ సమస్యలను ప్రభుత్వం చర్చిస్తుంటుందని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో తరచూ ఫేక్ న్యూస్ వస్తున్నందున మిగతా జర్నలిస్టుల మీద కూడా కొంత విముఖత లేకపోలేదన్నారు. అబద్ధాల.. తప్పుడు వార్తల విషయంలో ఉపేక్షించబోమని స్పష్టంచేశారు. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ప్రజల సంక్షేమానికి ఎక్కువ మొత్తంలో కేటాయిస్తోంది ఆంధ్రప్రదేశేనని ఆయన చెప్పారు. "ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ "సేవ్ జర్నలిజం.. ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" అని జర్నలిస్టుల జాతీయ సంఘం పేర్కొన్న అంశాన్ని తొలుత ప్రస్తావించారు. తమ సంఘంలో 7 వేల మందికి పైగా సభ్యులున్నారంటూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. జర్నలిజం వృత్తి పెద్ద ప్రమాదంలో పడింది. జర్నలిస్టులకున్న కొద్దిపాటి చట్టాలను కూడా కేంద్రం రద్దు చేసింది. మాకు ఏ సదుపాయాలున్నాయో తెలియదు. జర్నలిస్టుల పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని ఆంజనేయులు పేర్కొన్నారు. కొన్ని వార్తలు విషయంలో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు మరికొన్ని సంఘ వ్యతిరేక శక్తుల నుండి దాడులు ఎదుర్కొన్న సందర్భాలు గతంలో ఉంటే ఇప్పుడు అధికారుల నుండే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడుతున్నారు. నోటీసులు ఇస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలకు రూ. 3 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు పరిహారం అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కనీసం ఒక్క వృద్ధాశ్రమాన్ని జర్నలిస్టుల కోసం కేటాయించాలని ఆంజనేయులు అభ్యర్థించారు.దేశంలో 18 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం వెయ్యి.. 1200 మించి రిటైర్డ్ జర్నలిస్ట్స్ ఉండరు. నెలకు కొంత మొత్తం పెన్షన్ గా ఇస్తే అదో సామాజిక భద్రతగా ఉంటుంది. మన రాష్ట్రంలో కూడా పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నామని వెంకటరావు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. చాలాకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. అందరి సమస్యలూ జర్నలిస్టులు వెలికితెస్తారు... మరి వారి సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. వాటి పరిష్కారం కోసం పలుమార్లు మంత్రికి, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం. ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత "ఫెడరేషన్" ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.బి.నాథన్ స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానంగా 14 సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. "ఫెడరేషన్", ఏపీ బీజేఏ, ఎన్ఏజే నాయకులు కొండయ్య, అమరయ్య, ఎం. శ్రీనివాసరావు, మంజరి, శాంతిశ్రీ, శీనుబాబు.. ఇంకా ఆ సంఘాల జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికను అలంకరించారు. మంత్రికి ఆయా సమస్యలను వివరిస్తూ అ సంఘాల రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందించారు. తొలుత "కళారత్న" నాట్యగురు భాగవతుల సౌమ్య శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతుల్ని విశేషంగా అలరించాయి. సౌమ్యను మంత్రి ద్వారా సన్మానించారు. నర్తకీమణులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రజానాట్యమండలి గాయకులు అనిల్, కవి, అప్పన్న పాడిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

### అద్భుత ప్రదర్శన

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుండి పెద్ద సంఖ్యలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి విచ్చేశారు. కొన్ని జిల్లాల నుండి వేకువజామునే నగరానికి చేరుకున్నారు. బస్సులు, రైళ్లు, కార్లు తదితర మార్గాల ద్వారా ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 11 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని నిర్వాహకులు ప్రకటించినా పది గంటలకే చేరుకోనారంభించారు.11:30 గంటల వరకు ఆయా జిల్లాల నుండి జర్నలిస్టులు వస్తూనే ఉన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.. పెన్షన్ సదుపాయం కల్పించాలి.. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి తదితర నినాదాలతో మహాత్మా గాంధీ రోడ్డు మారుమోగింది. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీని అదుపుచేయడానికి.. ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి అనివార్యంగా రోప్ పార్టీని ఏర్పాటు చేయాల్సొచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ర్యాలీ చేయడం ఇటీవల కాలంలో ఇదే పేర్కొనదగినది. ర్యాలీకి సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి తదితరులు మద్దతు పలికారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులతోపాటు ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు.. కార్యవర్గాలు.. ఇతర సభ్యులు.మహిళలు సహా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర ప్రజానీకాన్ని అబ్బురపరిచింది.



## - బలవంతపు భూసేకరణ అన్యాయం

**- నేవీ ఆయుధ డిపో నిర్మాణానికి మా భూములు ఇవ్వలేం --- నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలి**

**- బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా త్వరలో రిలే దీక్షలు**

**- బాధిత రైతులు ప్రజల సదస్సు తీర్మానం**




కొయ్యలగూడెం, (బోడిగూడెం ), నేటి శుభోదయ ::: బలవంతపు భూసేకరణ అన్యాయమని,నేవీ ఆయుధ డిపోకు మా భూములు ఇవ్వలేమని, ఆయుధ డిపో నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడిగూడెంలో జరిగిన రైతు సదస్సు డిమాండ్ చేసింది. బుధవారం బోడిగూడెంలోని రామాలయం వద్ద నేవీ ఆయుధ డిపోకు బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా జరిగిన సదస్సుకు పోరాట కమిటీ నాయకులు సంసాని కిషోర్ అధ్యక్షత వహించారు. బలవంతపు భూసేకరణ పై త్వరలో రిలే దీక్షలు చేపట్టాలని సదస్సు తీర్మానించింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. పచ్చని పంట భూములు ధ్వంసం చేస్తే ఇక్కడ రైతులు, ప్రజల జీవితాలు నాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు వాస్తవాలు మాట్లాడాలని కోరారు. నేవీ ఆయుధ డిపో పేరుతో ఇచ్చిన ప్రాజెక్టు రిపోర్ట్ లో వాస్తవ విషయాలు ఉన్నాయని చెప్పారు. ఈ డిపో నిర్మాణం జరిగితే ఆ పరిధిలో కొత్తగా నిర్మాణాలు చేయడానికి ఉన్నదని, ప్రజలకు పెద్దగా ఉపాధి వచ్చే పరిస్థితి కూడా లేదని, ఆయుధ డిపో చుట్టూ ఉన్న భూములు విలువ పడిపోతుందని చెప్పారు. అబద్ధాలు, అవాస్తవాలతో రైతులను, ప్రజలను మోసం చేయడం తగదన్నారు. ఈ ప్రాంతంలో భూములను బాగు చేసుకుని ఉద్యాన,వ్యాపార,ఆహార పంటలను రైతాంగం పండిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నీటిపారుదల సౌకర్యం ఉన్న ఈ భూములు నాశనం చేయడం అన్యాయమని విమర్శించారు. ఆయుధ డిపో నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. పంటలు పండని ప్రాంతాలలో నిర్మాణం చేయాలని కోరారు. బలవంతపు భూసేకరణ పై రైతులు చేపట్టే దీక్షలకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలియజేశారు. పోరాడుతున్న రైతాంగానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, శుక్ల బోయిన రాంబాబు, రైతులు బలుసు నాగేశ్వరరావు, మంగపతి దేవి పేట సర్పంచ్ అబ్బు సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ అప్పారావు, ఆత్కూరి శ్రీనివాస్, గన్నమని రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## కుంచే తాతాజీ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు



కాకినాడ జిల్లా కిర్లంపూడి మార్చి 04 నేటి శుభోదయ :జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంచే తాతాజీ తండ్రి కుంచే నాగేశ్వరరావు ఇటీవలే మరణించడంతో బుధవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) స్వర్గీయ కుంచె నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుంచె తాతాజీ, శ్రీనివాస్ కుటుంబాన్ని కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్వర్గీయ కుంచె నాగేశ్వరరావు బూరుగుపూడి గ్రామంలో ఆదర్శ రైతుగా సేవలందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను, పాఠంశెట్టి రవి, కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, పాఠం శెట్టి విశ్వనాథం, పాఠంశెట్టి మీసాలు నాగేశ్వరరావు,ముర సత్తిబాబు, బాలుకుల సుబ్బారావు, బిజెపి నాయకులు బాలిన తాతాజీ, రామిశెట్టి రాజు, సోము పుచ్చయ్య, తోట వెంకన్న, అడపా సత్తిబాబు, కర్నాకుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి.. జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి

**- జర్నలిస్టులకుహెల్మెట్ల పంపిణీ అభినందనీయం**

**రవికాంత్ రమణ సేవలు అభినందనీయం**

**- జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్**

**జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా**

**మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ**

**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగా రెడ్డి**




అనంతపురం మార్చి 04 అనంతపురం జిల్లా రిపోర్టర్: బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:వర్కింగ్ జర్నలిస్టులందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్ల ను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు మచ్చ రామలింగారెడ్డి నిత్యం జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగు నింపాలని మంచో ఫెర్రర్ సూచించారుమీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ మాట్లాడుతూ.. తన ట్రస్టు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్వ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్ షాకీర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు మొదట ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకట రమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు..



నేటి శుభోదయ

## సంపాదకీయం

# మొత్తం బడ్జెట్ ఎంత.. ఏ రంగానికి ఎంతెంత..?

**2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్**

**మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం**

**బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు**

**వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు**

**ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం**

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

### ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు

2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున డంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

రంగాల వారీగా నిధుల కేటాయింపు

ఈ బడ్జెట్‌లో పలు కీలక రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.

బయోఫార్మా: బయోఫార్మా రంగంలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో 'బయోఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించారు. దీనికోసం రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించారు.

ఎంఎస్ఎంఈ: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10,000 కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఎలక్ట్రానిక్స్: ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కోసం కేటాయింపులను రూ.40,000 కోట్లకు పెంచారు.

పరిశ్రమలు: కంటైనర్ల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ.10,000 కోట్లు కేటాయించారు.

పర్యావరణం: కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.20,000 కోట్లు కేటాయించారు.

పట్టణాభివృద్ధి: నగర ఆర్థిక ప్రాంతాల (సిటీ ఎకనామిక్ రీజియన్స్) అభివృద్ధి కోసం ఒక్కో ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్లు కేటాయించనున్నారు.

పన్నులు, ఇతర ప్రతిపాదనలు

పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తగ్గించారు. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 10%కి తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించారు.

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

### ప్రత్యక్ష పన్నులు కీలక ప్రకటనలు

మోటారు ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ద్వారా లభించే వడ్డీకి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు; ఒజూ తొలగింపు. విదేశీ టూర్ ప్యాకేజీలపై ఒజూ రేటును 2%కి (5% మరియు 20% నుంచి) తగ్గింపు. విద్యా, వైద్యపరమైన చెల్లింపుల కోసం ూ=ూ కింద ఒజూ రేటును 5% నుంచి 2%కి తగ్గింపు. మ్యాన్‌పవర్ సేవలను ఒజూ పరిధిలోకి తీసుకురావడం; రేట్లు 1% లేదా 2%గా నిర్ధారణ. చిన్న పన్ను చెల్లింపుదారుల కోసం తక్కువ/సున్నా మినహాయింపు సర్టిఫికెట్ల కోసం ఆటోమేటెడ్ రూల్-బేస్డ్ ప్రక్రియ ఫారం 15+/15ఎలను స్వీకరించి, పెట్టుబడిదారుల తరఫున పలు కంపెనీలతో పంచుకునేందుకు డిపాజిటరీలకు అనుమతి. నామమాత్రపు రుసుముతో రిటర్న్‌లను సవరించుకునే గడువు మార్చి 31 వరకు పొడిగింపు; నాన్-ఆడిట్ వ్యాపారాలు/ట్రస్టులకు ఫైలింగ్ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు. ప్రవాస భారతీయుల స్థిరాస్తి అమ్మకంపై ఒజూను ూూచీకు బదులుగా నివాస కొనుగోలుదారుడి ూూచీ చలాన్ ద్వారా జమ చేసే సౌలభ్యం. చిన్న పన్ను చెల్లింపుదారుల కోసం నిర్వచించిన కేటగిరీలు, మినహాయింపు నిబంధనలతో ఆరు నెలల వన్-టైమ్ విదేశీ ఆస్తుల వెల్లడి పథకం.

ప్రత్యక్ష పన్నులు హేతుబద్ధీకరణ & సంస్కరణలు

జరిమానా, ప్రాసిక్యూషన్ ప్రక్రియలను ఒకే ఆర్డర్‌లోకి ఏకీకరణ; అప్పీళ్ల సమయంలో వడ్డీ బాధ్యత ఉండదు. రీ-అసెస్మెంట్ కేసులకు ముందస్తు చెల్లింపు అవసరాన్ని 20% నుంచి 10%కి తగ్గింపు. రీ-అసెస్మెంట్ ప్రారంభమైన తర్వాత కూడా రిటర్న్‌లను అప్‌డేట్ చేసుకునేందుకు పన్ను చెల్లింపుదారులకు అనుమతి (అదనంగా 10% పన్నుతో). తప్పుడు సమాచారం ఇచ్చినందుకు 100% అదనపు ఆదాయపు పన్నుతో ఇమ్యూనిటీ ఫ్రేమ్‌వర్క్. కొన్ని సాంకేతిక డిఫాల్ట్ జరిమానాలను ఫీజులుగా మార్పు. ప్రాసిక్యూషన్ ఫ్రేమ్‌వర్క్ హేతుబద్ధీకరణ; బుక్స్ సమర్పించకపోవడం, వస్తు రూపంలో ఒజూ వంటివి డీక్రిమినలైజ్. పన్ను నేరాలకు గరిష్ఠ జైలు శిక్షను 2 సంవత్సరాలకు తగ్గింపు. రూ.20 లక్షల లోపు విదేశీ ఆస్తులను వెల్లడించనందుకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపు (2024 అక్టోబర్ 1 నుంచి వర్తింపు).

సహకార సంఘాలు

ప్రాథమిక సహకార సంఘాలు సరఫరా చేసే పశువుల దాణా, పత్తి విత్తనాల సరఫరాను కూడా డిడక్షన్ పరిధిలోకి చేర్చడం. కొత్త పన్ను విధానంలో అంతర్-సహకార సంఘాల డివిడెండ్ ఆదాయాన్ని డిడక్షన్‌గా అనుమతి. నోటిఫైడ్ జాతీయ సహకార సమాఖ్యలు కంపెనీలలో పెట్టుబడులపై పొందే డివిడెండ్ ఆదాయానికి 3 సంవత్సరాల మినహాయింపు (జనవరి 31, 2026 వరకు).

ఐటీ రంగం & గ్లోబల్ పెట్టుబడులు

అన్ని సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సేవలను 'ఐటీ సర్వీసెస్' అనే ఒకే కేటగిరీ కిందకు విలీనం; దీనికి 15.5% సేఫ్ హార్బర్ మార్జిన్. ఐటీ సేవలకు సేఫ్ హార్బర్ పరిమితిని ₹300 కోట్ల నుంచి ₹2,000 కోట్లకు పెంపు. పన్ను అధికారి జోక్యం లేకుండా సేఫ్ హార్బర్ కోసం ఆటోమేటెడ్ ఆమోద ప్రక్రియ. ఐటీ సేవల కోసం వేగవంతమైన ఏకపక్ష ూూూ ప్రక్రియ; 2 సంవత్సరాలలోపు ముగింపు (6 నెలల వరకు పొడిగించే అవకాశం). ూూూ భాగస్వాముల అనుబంధ సంస్థలకు కూడా సవరించిన రిటర్న్ సౌకర్యం విస్తరణ. భారతీయ డేటా సెంటర్ల ద్వారా గ్లోబల్ క్లౌడ్ సేవలను అందించే విదేశీ కంపెనీలకు 2047 వరకు పన్ను సెలవు. భారత్ నుంచి డేటా సెంటర్ సేవలను అందించే సంబంధిత సంస్థలకు వ్యయంపై 15% సేఫ్ హార్బర్.

### మ్యాట్ మినహాయింపు & ఇతర ప్రతిపాదనలు

దేశీయ అడ్వైజరీ సంస్థలకు మద్దతుగా సేఫ్ హార్బర్ నిబంధనల కింద అకౌంటెంట్ నిర్వచనం హేతుబద్ధీకరణ. అన్ని వాటాదారుల కోసం పన్ను బైబ్యాక్‌ను మూలధన లాభాలుగా పరిగణన. టెండు ఆకు అమ్మకందారులపై ఒజూ రేటును 5% నుంచి 2%కి తగ్గింపు. ఏప్రిల్ 2026 నుంచి, హీూ తుది పన్నుగా పరిగణన; దాని రేటును 15% నుంచి 14%కి తగ్గింపు.

# అంతరిక్షంలోకి 10 లక్షల ఏఐ శాటిలైట్లు!

**సూపర్ కంప్యూటర్ల వలయాన్ని సృష్టించనున్న ఎలాన్‌మస్క్**

**అంతరిక్షం నుంచే నేరుగా ఏఐ సేవలు**

**అనుమతి కోసం అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌కు దరఖాస్తు చేసిన స్పేస్‌ఎక్స్**



ప్రైవేట్ అంతరిక్ష రంగం, కృత్రిమ మేధ రంగాలను అత్యంత వేగంగా విస్తరించే బృహత్తర ప్రాజెక్టుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ రంగం సిద్ధంచేస్తున్నారు. మానవాళి కృత్రిమ మేధ అవసరాలను వందల కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్షం నుంచే నేరుగా తీర్చేందుకు ఏకంగా 10,00,000 ఏఐ సూపర్‌కంప్యూటర్లను నింగిలోకి పంపనున్నారు. ఒక్కో కృత్రిమమేధ సూపర్‌కంప్యూటర్‌ను ఒక్కో ఉపగ్రహంతో అనుసంధానించి సేవలు అందించాలని మస్క్ కు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ 'స్పేస్‌ఎక్స్'లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం మొత్తంగా 10 లక్షల ఏఐ సూపర్‌కంప్యూటర్ ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లాలని స్పేస్‌ఎక్స్ నిర్ణయించింది. ప్రయోగాల కోసం అమెరికా ప్రభుత్వ అనుమతి కోరారు. అతిపెద్ద జల్లెడ మాదిరిగా శాటిలైట్లన్నీ ఒకదానితో మరోటి లేజర్ కాంతిపుంజంతో అనుసంధానమై ఉంటాయి. తద్వారా ఉమ్మడిగా ఊహించనంత వేగంగా కృత్రిమ మేధ సేవలను అందించనున్నాయి. ఇన్నేసి సూపర్‌కంప్యూటర్లను భూమిపై సర్వర్‌ఫామ్‌లో ఏర్పాటుచేసి నిర్వహించాలంటే అత్యధిక స్థాయిలో విద్యుత్‌ను నిరంతరంగా సరఫరాచేయాల్సి ఉంటుంది. ఇది ఇప్పట్లో సాధ్యమయ్యే పని కాకపోవడంతో సౌరశక్తిని ఉపయోగించుకుని ఆకాశంలోనే అతిపెద్ద సోలార్‌ప్యానెల్ వ్యవస్థను ఏర్పాటుచేసి తద్వారా 10 లక్షల ఏఐ కంప్యూటర్ల శక్తి అవసరాలు తీర్చనున్నారు. 1968లో వచ్చిన '2001: స్పేస్ ఒడిస్సీ'హాలీవుడ్ చిత్రంలో 'హాల్ 9000'కృత్రిమమేధావి చేసే ప్రయోగాలు ఇన్నాళ్లూ సినిమాలకే పరిమితంకాగా ఇకపై వాటిని నిజజీవితంలోకి తీసుకొస్తామని ఎలాన్ మస్క్ ప్రకటించారు. ఏఐ కంప్యూటర్ల దండును నింగిలో మోహరింపజేసి ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది వినియోగదారుల కృత్రిమమేధ అవసరాలు తీర్చబోతున్నామని మస్క్ వివరించారు. ఈ వ్యవస్థకు 'ఆర్బిటల్ డేటా సెంటర్ సిస్టమ్'అని పేరు పెట్టారు. ఇది అందుబాటులోకి వస్తే భూమిపై వినియోగదారులకు సంబంధించిన విపరీతమైన సమాచారం, సంక్లిష్టమైన డేటాను అత్యధిక వేగంతో ప్రాసెస్ చేయడమూ సాధ్యమవుతుంది. ఎప్పటికప్పుడు కొత్త తరహా ఏఐ మోడళ్లను పరీక్షించి అందుబాటులోకి తేవచ్చు. భూమి నుంచి 500 నుంచి 2,000 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నారు. వీటిని ఒకదానితో మరోటి ఢీకొట్టకుండా వీలైనంత దూరంలో కక్ష్యలో స్థిరపరచనున్నారు. "ఊహించనంతగా వచ్చి పడుతున్న ఏఐ డిమాండ్‌ను అందుకోవాలంటే భూమి మీద సౌకర్యాల విస్తరణతో సాధ్యంకాదు. అంతరిక్షంలో కక్ష్యల్లో కొలువుతీరిన లక్షలాది ఉపగ్రహాలతోనే ఇది సాధ్యం. పుష్కలంగా లభించే సౌరశక్తిని ఒడిసిపట్టి ఈ సూపర్‌కంప్యూటర్ల విద్యుత్‌శక్తి అవసరాలు తీర్చుతాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా కేంద్రంగా అంతరిక్షాన్ని సిద్ధంచేయబోతున్నాం"అని మస్క్ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేశారు.

### స్టార్‌లింక్ స్ఫూర్తితో..

ఇప్పటికే వేలాది కృత్రిమ ఉపగ్రహాలతో మస్క్ కు చెందిన స్టార్‌లింక్ సంస్థ విశ్వవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. దీని స్ఫూర్తితోనే ఏఐ సేవలు అందించేందుకు ఆర్బిటల్ డేటా సెంటర్ సిస్టమ్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ నెలలోనే ఇందుకు సంబంధించిన పనులు మొదలెట్టారు. ఇందుకోసం అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్(యూఎస్ఎఫ్‌సీసీ) వద్ద స్పేస్‌ఎక్స్ దరఖాస్తు చేసుకుంది. భూమిపై ఏర్పాటుచేసిన డేటా సెంటర్లు పవర్ గ్రిడ్‌లతో అనుసంధానమై ఉన్నాయి. విద్యుత్ అంతరాయం పెద్ద అవరోధంగా తయారైంది. అతిపెద్ద సర్వర్‌ఫామ్‌ల ఏర్పాటుకు భూమి సేకరణ ఇబ్బందిగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో భూమి సేకరణ అనేది ఖరీదైన వ్యవహారంగా తయారైంది. విద్యుత్ తయారీకి బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను వినియోగిస్తారు. దీంతో ఇంతపెద్ద ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు రావడమూ కష్టమే. ఈ సమస్యలేవీ అంతరిక్షంలో ఉండవు. ఆ కారణంతోనూ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు నింగిని వేదికగా ఎంపికచేశారు. భూమి మీద ఏఐ సూపర్‌కంప్యూటర్లను చల్లబరిచేందుకు కూలింగ్ వ్యవస్థలు అవసరం. అదే అంతరిక్షంలో శూన్యం ఉంటుందికాబట్టి ఇది సహజ రిఫ్రిజిరేటర్‌గా పనిచేస్తుంది. రాత్రిళ్లు అత్యల్ప ఉష్ణోగ్రతలకు ఏఐ వ్యవస్థ ఆటోమేటిక్‌గా చల్లబడుతుంది. విద్యుత్ అవసరం కూడా ఉండదు. 10 లక్షల ఉపగ్రహాల మధ్య సమాచారాన్ని హైస్పీడ్ లేజర్ కాంతిపుంజం రూపంలో బదిలీచేస్తారు. దీంతో ట్రిలియన్ల బైట్ల డేటా వేగంగా సరఫరా అవుతుంది. ఈ వ్యవస్థ మొత్తం ఆకాశంలో ఏర్పాటయ్యాక ప్రతి టన్ను సౌరఫలకాల వ్యవస్థ నుంచి ఏకంగా 100 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుంది. దీంతో అక్కడి డేటా సెంటర్ల శక్తి అవసరాలు సైతం తీరనున్నాయి.

# మరాఠా గడ్డపై 'సునేత్ర' చరిత్ర..

# వీళ్ల గురించి తెలుసా?




మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉపముఖ్యమంత్రి కానున్నారు. ఆమె శనివారం పదవీ స్వీకార ప్రమాణం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇప్పటి వరకు మన దేశంలో ఐదుగురు మహిళలు.. ఉప ముఖ్యమంత్రి బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వారిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యలక్ష్మి.. కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేశారు.

కమలమ్మ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1952లో కమలమ్మ తాత్కాలికంగా డిప్యూటీ సీఎంగా పనిచేశారు. దీంతో, ఆమె దేశ చరిత్రలోనే మొదటి ఉప ముఖ్యమంత్రిగా చరితలో నిలిచిపోయారు.

పాముల పుష్ప శ్రీవాణి.. ఏపీలో వైఎస్సార్‌సీపీ ?ప్రభుత్వ హయాంలో పుష్ప శ్రీవాణి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో దాదాపు మూడేళ్ల పాటు డిప్యూటీ సీఎం హోదాలో కొనసాగారు.

తారాసింగ్.. పంజాబ్‌కు చెందిన తారా సింగ్ 1960లో తాత్కాలికంగా ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆమె విధుల్లో కొనసాగారు.

రాజేంద్ర కౌర్ భట్టాల్.. పంజాబ్‌కు చెందిన రాజేంద్ర కౌర్ భట్టాల్ 1996లో ఉప ముఖ్యమంత్రిగా విధుల్లో కొనసాగారు. ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ ప్రభుత్వంలో దాదాపు మూడేళ్లకు పైగా ఆమె డిప్యూటీ సీఎంగా ఉన్నారు.

నిత్యానందా దేవి.. బీహార్‌కు చెందిన నిత్యానందా దేవి 1990ల్లో తాత్కాలికంగా డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఆర్జేడీ ప్రభుత్వ హయాంలో ఆమె విధులు నిర్వహించారు.

జమునా దేవి.. మధ్యప్రదేశ్‌కు చెందిన జమునా దేవి 1998లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిప్యూటీ సీఎంగా ఐదేళ్ల పాటు కొనసాగారు. దిగ్విజయ్ సింగ్ ప్రభుత్వం ఐదేళ్ల పీరియడ్ మొత్తం ఆమె ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. దీంతో, ఎక్కువ కాలం డీప్యూటీ సీఎంగా ఉన్న మహిళగా ఆమె రికార్డుల్లోకి ఎక్కారు.

కమలా బెనీవల్.. రాజస్థాన్‌కు చెందిన కమలా బెనీవల్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే డిప్యూటీ సీఎంగా కొనసాగారు. 2003లో అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆమె ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు.

దియా కుమారి.. రాజస్థాన్‌కు చెందిన దియా కుమారి బీజేపీ ?ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా దాదాపు రెండేళ్ల పాటు ఉన్నారు. ప్రస్తుత భజన్ లాల్ శర్మ ప్రభుత్వంలో 2023 నుంచి బాధ్యతల్లో కొనసాగుతున్నారు.

పార్వతీ పరిడా.. ఒడిశాకు చెందిన పార్వతి ప్రస్తుత సీఎం మోహన్ చరణ్ మాంఝీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. 2024 జూన్ నుంచి బాధ్యతల్లో ఉన్నారు. అయితే, దేశంలో ముఖ్యమంత్రి స్థానాల్లో మహిళలు ఎక్కువ కాలం సేవలు చేసినప్పటికీ.. ఉప ముఖ్యమంత్రులుగా మాత్రం చాలా తక్కువ మంది, తక్కువ కాలం మాత్రమే విధుల్లో ఉన్నారు. పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో మాత్రమే మహిళలు ఈ పదవిని చేపట్టారు. ప్రస్తుతం (2026 జనవరి నాటికి) రెండు రాష్ట్రాల్లో (రాజస్థాన్, ఒడిశా) మాత్రమే మహిళలు డిప్యూటీ ముఖ్యమంత్రి హోదాలో కొనసాగుతున్నారు. భవిష్యత్తులో మహిళల రాజకీయ ప్రాధాన్యం పెరుగుతున్నందున మరిన్ని రాష్ట్రాల్లో మహిళలు డిప్యూటీ సీఎంలుగా ఉండే అవకాశం ఉంది.

# భారత్‌పై మొబైల్ మాల్‌వేర్ దాడులు

**బాధిత దేశాల్లో ముందంజలో మనదేశం**

**యాప్ స్టోర్లలో హానికరమైన సాఫ్ట్‌వేర్**

**ఐటీ సెక్యూరిటీ సంస్థ జీస్కేలర్ వెల్లడి**




ఇంటర్నెట్ వాడకం పెరిగే కొద్దీ మొబైల్ మాల్‌వేర్ దాడులు ప్రపంచవ్యాప్తంగా అధికం అవుతున్నాయి. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కస్టమర్ల మొబైల్స్‌లోకి హానికరమైన సాఫ్ట్‌వేర్ (మాల్‌వేర్) ద్వారా చొరబడేందుకు కొత్త పంథాను అందిపుచ్చుకుంటున్నారు. మొబైల్ మాల్‌వేర్ దాడులకు గురైన దేశాల్లో మరోసారి భారత్ అగ్రశ్రేణి కేంద్రంగా అవతరించింది. డిజిటలైజేషన్ దిశగా దూసుకెళ్తున్న భారత మార్కెట్లో స్మార్ట్‌ఫోన్స్, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలు, కీలకమైన మౌలిక సదుపాయాలను సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారని అమెరికాకు చెందిన ఐటీ సెక్యూరిటీ సంస్థ జీస్కేలర్ చెబుతోంది. మొబైల్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆపరేషనల్ టెక్నాలజీ విభాగాల్లో మాల్‌వేర్ దాడులపై కంపెనీ రూపొందించిన థ్రెట్‌ల్యాబ్జ్--2025 థ్రెట్ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా జరిగిన మొబైల్ మాల్‌వేర్ దాడుల్లో 26 శాతం వాటాతో భారత్ మొదటిస్థానంలో ఉంది.

### లక్ష్యం ఆర్థిక లాభం..

అంతర్జాతీయంగా సైబర్ నేరగాళ్లకు మన దేశం అతిపెద్ద లక్ష్యంగా మారింది. మొబైల్ యాప్స్, డిజిటల్ చెల్లింపులు, రోజువారీ జీవితంలో ఇంటర్నెట్‌తో కనెక్ట్ అయిన పరికరాల వినియోగం పెరగడం వల్ల భారత్‌లో మొబైల్ మాల్‌వేర్ అటాక్స్ ఏడాదిలో 38 శాతం అధికమయ్యాయి. మొబైల్ మాల్‌వేర్ దాడుల ప్రధాన లక్ష్యం పాస్‌వర్డ్స్, బ్యాంకింగ్ సమాచారాన్ని దొంగిలించడం. తద్వారా ఆర్థిక లాభం పొందడం. అలాగే కంపెనీల సేవలకు అంతరాయం కలిగించి డబ్బు డిమాండ్ చేయడం. బ్యాంక్ ఖాతా నిలిచిపోతుందనో, పాయింట్స్ రిడీమ్, ఆధార్ అప్‌డేట్, తరచూ వాడుతున్న యాప్ అప్‌డేట్ పేరుతో మొబైల్ యూజర్లను సైబర్ నేరస్తులు వలలో వేసుకుంటున్నారు.

### యాప్ స్టోర్లలోకి మాల్‌వేర్..


యాప్ స్టోర్లలోకి హానికరమైన యాప్స్ చొరబడుతుండటం ఆందోళన కలిగించే అంశం. గూగుల్ ప్లే స్టోర్‌లో 239 హానికర ఆండ్రాయిడ్ యాప్స్‌ను జీస్కేలర్ పరిశోధకులు గుర్తించారు. ఈ యాప్స్ ఇప్పటికే 4.2 కోట్లకుపైగా డౌన్‌లోడ్స్ నమోదయ్యాయి. ఈ యాప్స్‌లో చాలా వరకు ఉత్పాదకత మెరుగుపరిచే సాధనాలుగా తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఆండ్రాయిడ్ మాల్‌వేర్ కార్యకలాపాలు 2024తో పోలిస్తే గత సంవత్సరంలో 67 శాతం పెరిగాయి. స్పైవేర్, బ్యాంకింగ్ మాల్‌వేర్ కీలక ముప్పుగా పరిణమించాయి. ఐఓటీ డివైస్‌ల విషయానికివస్తే రూటర్స్ 75% దాడులకు గురయ్యాయి. మొబైల్ మాల్‌వేర్ బాధిత టాప్--10 దేశాల్లో భారత్, యూఎస్, కెనడా, మెక్సికో, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, ఇజ్రాయిల్, యూకే, యూఏఈ, ఇటలీ ఉన్నాయి.

### టాప్--4లో భారత్..

భారత్‌లో రిటైల్, హోల్‌సేల్ వ్యాపారులు, సంస్థలను సైబర్ నేరగాళ్లు ఎక్కువగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. మొత్తం మాల్‌వేర్ దాడుల్లో వీటి వాటా 38% ఉంది. హాస్పిటాలిటీ, రెస్టారెంట్స్ వాటా 31% ఉంది. తయారీ, ఇంధన సంబంధిత రంగాలను కూడా సైబర్ నేరగాళ్లు వదలడం లేదు. ఈ పరిశ్రమలు కనెక్టెడ్ వ్యవస్థలు, ఐఓటీ పరికరాలపై ఎక్కువగా ఆధారపడతాయి. అధిక నష్టాన్ని కలిగించాలని చూస్తున్న సైబర్ నేరగాళ్లకు ఇవి ఆకర్షణీయమైన లక్ష్యాలుగా మారాయి. మొత్తం ఐఓటీ మాల్‌వేర్ కార్యకలాపాల్లో 54% వాటాతో గ్లోబల్ హాట్‌స్పాట్‌గా అమెరికా నిలిచింది. 5 శాతం వాటాతో భారత్ నాల్గో స్థానంలో ఉంది.

### మొబైల్ చెల్లింపులపై..

మన దేశంలో బ్యాక్‌డోర్, బోట్‌నెట్--స్టైల్ మాల్‌వేర్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 16 లక్షలపైచిలుకు ఆండ్రాయిడ్ టీవీ బాక్సుల్లోకి మాల్‌వేర్ చొచ్చుకుపోయిందని ఒకనివేదిక వెల్లడించింది. ఇందులో ప్రధాన బాధిత దేశంగా భారత్ ఉంది. చమురు, సహజవాయువు రంగంలో ఉద్యోగార్థులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మాల్‌వేర్ దాడులు చేస్తున్నారని వివరించింది. అంతేగాక మొబైల్ చెల్లింపులపై ఎక్కువ దృష్టి పెడుతున్నారని తెలిపింది.



## వాట్సప్‌చాట్ ఆధారంగా విడాకులు మంజూరు చేయలేం



ముంబయి : జీవితభాగస్వామికి ఖండించే అవకాశం కూడా లేకుండా కేవలం వాట్సప్‌చాట్‌ల్లో క్రూరత్వం ఆధారంగా విడాకులు మంజూరు చేయలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. కుటుంబ కోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ, హైకోర్టును ఆశ్రయించిన మహిళ పిటిషన్‌పై ధర్మాసనం పైవిధంగా స్పందించింది. తన వాదనను వినిపించేందుకు లేదా వ్యతిరేకించేందుకు తనకు అవకాశం ఇవ్వలేదని ఆ మహిళ పిటిషన్‌లో పేర్కొంది. భర్త సమర్పించిన సాక్ష్యాలను (వాట్సప్ చాట్‌లను) తోసిపుచ్చడానికి భార్యకు అవకాశం ఇవ్వడంలో కుటుంబకోర్టు విఫలమైందని జస్టిస్ భారతి దాంగ్రే, జస్టిస్ మంజుషా దేశ్ పాండేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కేవలం వాట్సప్ చాట్ మీద ఆధారపడి, విడాకులను మంజూరు చేయలేమని నాసిక్ జిల్లా కుటుంబ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను గతవారం ధర్మాసనం కొట్టివేసిన సంగతి తెలిసిందే. భార్య వాదనలు వినిపించడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి అవకాశం కల్పించడానికి ఈ కేసును తిరిగి కుటుంబ కోర్టుకు అప్పగించాలని ధర్మాసనం ఆదేశించింది. మధ్యవర్తిత్వం ద్వారా కేసును పరిష్కరించేందుకు గత అవకాశాలను కూడా పరిశీలించాలని ధర్మాసనం పేర్కొంది. విడాకులు కోరుతూ మహిళ భర్త తమ వాట్సప్ చాట్‌ను కుటుంబ కోర్టుకు సమర్పించారు. మహిళ తమ నివాసాన్ని నాసిక్ నుండి పూణెకు మార్చాలని, విడిగా ఉండాలని డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. ఆమె తన అత్తగారు మరియు వదినపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ఆ మహిళ తన వాట్సప్ చాట్‌లో భర్తపై ఒత్తిడి తీసుకువచ్చిందని, భావోద్వేగంతో బ్లాక్‌మెయిల్ చేసిందని, అసభ్యకరమైన భాషను వినియోగించిందని .. దీంతో భర్తపై క్రూరత్వం చూపినందున అతను విడాకులకు అర్హుడని కుటుంబ కోర్టు తీర్పునిచ్చింది.

## క్రియాశీల రాజకీయాల్లోకి నితీష్ కుమారుడు



పాట్నా : బీహార్ సీఎం నితీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ త్వరలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశముందని పార్టీ సీనియర్ నేత, మంత్రి శ్రావణ్ కుమార్ తెలిపారు. "హోలీ సందర్భంగా నిశాంత్ త్వరలో రాజకీయాల్లోకి రానున్నారు" అని ఆయన మీడియాకు చెప్పారు. అధికార ఎన్డీఏ మిత్రపక్షమైన జనతాదళ్ (యునైటెడ్) నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 9న ముగియనుంది. వీరిలో రాజ్యసభ ఉపాధ్యక్షుడిగా కూడా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ ఉన్నారు. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు మార్చి 5 నామినేషన్ల గడువు నేపథ్యంలో మంత్రి శ్రావణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్ నుంచి మొత్తం 16 రాజ్యసభ స్థానాల్లో ఐదు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వీటిలో జేడీయూ నుంచి ఇద్దరు, మిత్రపక్షం రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చీఫ్ ఉపేంద్ర కుష్వాహా ఒకరు, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతా దళ్ నుంచి ప్రేమ్ చంద్ గుప్తా, అమరేంద్ర ధరి సింగ్ పదవీకాలం ముగుస్తోంది. 243 సభ్యుల అసెంబ్లీలో 202 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ఎన్డీఏ సులభంగా నాలుగు స్థానాలు గెలుచుకునే స్థితిలో ఉంది. ఐదో స్థానంపై ఎన్డీఏ, మహాఘటబంధన్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. జేడీయూ నుంచి నిశాంత్ కుమార్ పేరుతో పాటు రామ్ నాథ్ ఠాకూర్ పేరు కూడా చర్చల్లో ఉంది. అయితే హరివంశ్ నారాయణ్ సింగ్‌కు ఈసారి అవకాశం దక్కకపోవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



పశ్చిమాసియా : పశ్చిమాసియాలో బాంబుల వర్షం కురుస్తోంది. మరోవైపు ప్రపంచ ఇంధన సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఏ నౌక దాటాలని చూసినా నిప్పుపెడతామని ఇరాన్ చేసిన హెచ్చరికలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ అంతర్జాతీయ పరిణామాలు రానున్న రోజుల్లో దేశీయంగా ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలియని అనిశ్చితి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. దీంతో బుధవారం దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 1,700 పాయింట్ల మేర క్షీణించింది. నిఫ్టీ 24,400 దిగువన కదలాడుతోంది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 1,670 పాయింట్ల మేర పతనమై 78,565 వద్ద ఉంది. నిఫ్టీ 513 పాయింట్లు కోల్పోయి 24,351 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. లార్సెన్, టాటా స్టీల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ఉన్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు కూడా అదే బాటలో ఉన్నాయి. దక్షిణ కొరియా కొస్పి 12 శాతం మేర పడిపోయింది. దాంతో ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కాగా.. భారత్ చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల వల్లే తీరుతున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలై ఐదు రోజులు అవుతుండగా.. ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. యుద్ధం తీవ్రమవుతుండటంతో ముడిచమురు ధరలు పెరుగుతున్నాయి. ఇవన్నీ మదుపర్లను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం గురించి ఆందోళనలు నెలకొన్నాయి. యుద్ధం ముదురుతూ ఉంటే.. వాణిజ్యలోటు పెరుగుతుందని, రూపాయి బలహీనపడుతుందని, కార్పొరేట్ ఆదాయాలపై ఒత్తిడి ఉంటుందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అంచనా వేశారు. ట్రేడింగ్ ప్రారంభంలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో లార్సెన్ అండ్ టర్బో స్టాక్ 7 శాతం మేర కుంగింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 3.5 శాతం క్షీణించింది. వార్ ఎఫెక్ట్‌తో అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి క్షీణించి, జీవనకాల కనిష్ఠాలకు పడిపోయింది. నేటి సెషన్‌లో 69 పైసలు కోల్పోయి, ఏకంగా 92.18 మార్క్‌ను తాకింది.

## ఉపాధి పథకాన్ని రద్దు చేసే కుట్ర బిజెపి చేస్తుంది



చీరాల (బాపట్ల) : పేదలకు అనుకూలంగా ఉపాధిపరంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేస్తుంది అని రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి విమర్శించారు. బుధవారం ఇంకొల్లు సినిమా హాల్ సెంటర్ లో ఉపాధి హామీ పథకం గురించి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సభలో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలు పలువురితో ముందుగా వారి అభిప్రాయాలన్ని బహిరంగంగా తెలిపారు. సభలో వారు చెప్పిన సమస్యలు విన్న అనంతరం షర్మిలా మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ .... కాంగ్రెస్ హయాంలో పేదల కోసం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్ర కొనసాగిస్తుందని విమర్శించారు. అందులో భాగంగా ముందుగా మహాత్ముని పేరు తొలగించి విబి జి రాంజీ ఉపాధి హామీ పథకం అని నామకరణం చేశారన్నారు. తదుపరి ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టే విధంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పొడిగించామన్నారు. గతంలో వందరోజులకే పని కల్పించిన ఈ పథకాన్ని పేరుకు 125 రోజులు పని దినాలు కల్పించాము అని చెబుతున్నప్పటికీ అందులో చిత్తశుద్ధి లేదన్నారు. గతంలో గ్రామంలో పేద ప్రజలే తమకు పనిలేదని ఉపాధి కోసం గ్రామంలో పెద్దలను అధికారులను సంప్రదిస్తే వారికి ఉపాధి చూపించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేవారన్నారు. అయితే ప్రస్తుత నూతన విధానంతో అందుకు అవకాశం లేదన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఎంతో మంచి గొప్ప పథకాన్ని తొలగించే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. పథకాన్ని గుండు సున్నా చుట్టేలా చేస్తుందన్నారు. ఇది బిజెపికి డబ్బులు వచ్చే పథకం కాదని అందువలన తొలగించారని అన్నారు.

# భారీ జీతంతో సమ్మతృప్తే!

## ఐటీ జాబ్ మార్కెట్లో భిన్నమైన పరిస్థితి ఆసక్తి కలిగిస్తున్న 'బ్లైండ్'యాప్ నివేదిక




భారీ జీతం అందుకోవాలి. వృత్తిపరంగా ఎదగాలి. ప్రపంచస్థాయిలో గుర్తింపు రావాలి. ఇదీ ఓ సగటు భారతీయ టెకీ మనసులో మాట. ఇందుకోసం అంతర్జాతీయ దిగ్గజ టెక్ కంపెనీల్లో పనిచేయాలని ఆకాంక్షిస్తుంటారు. అయితే అధిక వేతనం ఎల్లప్పుడూ పని ప్రదేశంలో సంతృప్తిని, వృత్తిపరమైన ఎదుగుదలను అందించలేదని ఒక నివేదిక వెల్లడించింది. ప్రధాన సంస్థలలో పని వాతావరణాన్ని అంచనా వేయడానికి 40,686 మంది ఉద్యోగుల రేటింగ్స్, జీతాల డేటాను విశ్లేషించిన అమెరికాకు చెందిన ప్రొఫెషనల్ కమ్యూనిటీ యాప్ 'బ్లైండ్'ఓ నివేదికను రూపొందించింది. పని ప్రదేశంలో సంతృప్తి, వృత్తిపరమైన ఎదుగుదల అవకాశాలు, మేనేజ్‌మెంట్ పనితీరును విశ్లేంచింది. మన దేశంలో టెకీలు కోరుకుంటున్న ప్రధాన కంపెనీల జాబితా ఒకటైతే.. భారత్‌లో పనిచేయడానికి ఉత్తమ సంస్థలుగా పేరొందిన సంస్థల జాబితా వేర్వేరుగా ఉండటం ఆసక్తికరం.

### భారీ వేతనం ఉంటే..

పోటీతత్వంతో కూడిన నేటి ఉద్యోగ మార్కెట్‌లో సరైన పని ప్రదేశాన్ని ఎంచుకోవడం మునుపటి కంటే ఇప్పుడు చాలా కీలకంగా మారింది. చాలామంది నిపుణులు కేవలం జీతంపైనే కాకుండా వృత్తిపరమైన ఎదుగుదల, పని సంస్కృతి, దీర్ఘకాలిక స్థిరత్వంపై కూడా దృష్టి సారిస్తున్నారు. పని--జీవిత సమతుల్యత ఉద్యోగుల సంతోషాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందని తేలింది. కెరీర్‌ను మార్చుకోవాలనుకునే నిపుణులకు జీతం ఇప్పటికీ ప్రధాన ఆకర్షణగా ఉంది. అంటే భారీ వేతనం ఉంటే కెరీర్ మారేందుకు సిద్ధం అన్నమాట.

### టాప్--15లో లేవు..

భారత్‌లో టెకీలు, జాబ్ మార్కెట్లోకి అడుగుపెట్టేవారు అత్యధికంగా కోరుకునే సంస్థల జాబితాను బ్లైండ్ రూపొందించింది. ఇందులో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, అట్లాసియన్, ఫ్లిప్‌కార్ట్, జీటా, ఇన్‌మోబి, టెకియన్ కార్ప్, ఊబర్, వాల్‌మార్ట్, సేల్స్‌ఫోర్స్, ఎడోబ్, మెటా, ఒరాకిల్, షేర్‌చాట్ ముందు వరుసలో ఉన్నాయి. బ్లైండ్ బెస్ట్ వర్క్‌ప్లేసెస్ జాబితాలో అత్యుత్తమ రేటింగ్ పొందిన టాప్--10 కంపెనీల్లో ఎన్విడియా, గూగుల్, యాపిల్, అకామాయ్ టెక్నాలజీస్, వీఎమ్‌వేర్, ఎడోబ్, టార్గెట్, క్రెడ్, నోకియా, థాట్‌వర్క్స్ ఉన్నాయి. గూగుల్, ఎడోబ్ మాత్రమే ఈ రెండు జాబితాల్లోనూ నిలిచాయి. అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి భారీ వేతనాలు ఇచ్చే కంపెనీలు టాప్--15 బెస్ట్ వర్క్‌ప్లేసెస్‌లో చోటు సంపాదించుకోలేకపోయాయి. ఎన్విడియా, యాపిల్, అకామాయ్ టెక్నాలజీస్ వంటి అత్యుత్తమ రేటింగ్ పొందిన సంస్థలకు అత్యధికంగా కోరుకునే కంపెనీల జాబితాలో స్థానం దక్కలేదు.

### ఉద్యోగుల సెంటిమెంట్..

అధిక జీతాలు ఎల్లప్పుడూ ఉద్యోగ సంతృప్తితో సంబంధం కలిగి ఉండవని ఈ అధ్యయనం ద్వారా వెల్లడైంది. అత్యధిక జీతాలు ఇచ్చే కంపెనీలలో మూడో వంతు కంటే తక్కువ మాత్రమే అత్యుత్తమ రేటింగ్ పొందిన పని ప్రదేశాల జాబితాలో ఉన్నాయి. ఆర్థిక ప్రోత్సాహకాలు ప్రతిభను ఆకర్షించినప్పటికీ ఉద్యోగులను నిలుపుకోవడంలో, వారిని ఉత్సాహపరచడంలో పని సంస్కృతి, నాయకత్వం కీలక పాత్ర పోషిస్తాయని నిరూపితమైంది. ఉద్యోగుల సంతృప్తి అనేది కేవలం జీతంపై మాత్రమే కాకుండా ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. ఉద్యోగి ఏదేని కంపెనీలో దీర్ఘకాలం కొనసాగాలంటే నాయకత్వ నాణ్యత, వృత్తిపరమైన అభివృద్ధి, పని సంస్కృతి ఇప్పటికీ కీలకమైనవి. ఆర్థిక ప్రోత్సాహకాలతోపాటు సహాయక వాతావరణాన్ని సమతుల్యం చేసే సంస్థలు మాత్రమే నైపుణ్యం కలిగిన నిపుణులను నిలుపుకోగలవు, బలమైన ఖ్యాతిని నిర్మించుకోగలవని తెలిపింది.

### ఏడాదిలో భారత్‌లోని నిపుణులు వెతికిన కంపెనీలు, పదాలు...

అత్యధికంగా వెతికిన కంపెనీల పేర్లు: మైక్రోసాఫ్ట్, గూగుల్, ఊబర్, అమెజాన్, సేల్స్‌ఫోర్స్, మెటా, అట్లాసియన్, యాపిల్, క్వాల్‌కామ్, ఈబే. తరచూ సెర్చ్ చేసిన పదాలు: లేఆఫ్, ఆఫర్, హెచ్--1బీ, మెటా ఇండియా, గూగుల్ ఇండియా, మెటా లండన్.

# రంగుల పండుగ... హోలీ



ప్రకృతి వర్ణభరితంగా ఉంటుంది. వసంతాగమన వేళ చెట్టు చేమలు హరితహాసాలు చిందిస్తాయి. చెట్లకు, మొక్కలకు పూచే పువ్వులు రకరకాల రంగులతో కనువిందు కలిగిస్తాయి. నేల మీద మట్టిలోనూ రకరకాల వన్నెలు కనిపిస్తాయి. ప్రతిరోజూ పొద్దుపొడుపు నుంచి పొద్దుగూకే లోపు నీలాకాశం కూడా వన్నెలు మారుతూ ఉంటుంది. నింగిలో ఎగిరే పక్షులు, నేల మీద సంచరించే జీవులు నానా రంగుల్లో ఉంటాయి. వర్షర్తువులో ఆకాశంలో మెరిసే ఇంద్రచాపం సప్తవర్ణాలతో అలరిస్తుంది. దేశదేశాల్లోని మనుషుల్లోనూ వర్ణవైవిధ్యం కనిపిస్తుంది. జీవవైవిధ్యమే కాదు, అందులోని వర్ణవైవిధ్యమూ ప్రకృతి సహజ లక్షణం. నేలకూ నింగికీ నడుమ కనిపించే వన్నెచిన్నెలే ప్రకృతి చేవ్రాలు. ఒకవేళ రంగులే లేకుంటే, ప్రకృతి ఎంత నిస్సారంగా ఉండేది! ఒకవేళ అన్నీ ఏకవర్ణంలోనే ఉంటే, ప్రకృతి ఎంత నిర్లిప్తంగా ఉండేది! వర్ణహీనత అయినా, ఏకవర్ణ పరివ్యాప్తి అయినా ప్రకృతికి స్వభావ విరుద్ధాలు. వర్ణవైవిధ్యాన్ని పండుగ చేసుకోవడానికి వసంతోత్సవం లాంటి వేడుకలు మొదలయ్యాయి. ఒకరి మీద మరొకరు రంగులు చల్లుకోవడం ఒక సామూహిక వినోదమే కాదు, వైవిధ్యానికి ఆమోదం కూడా! రుతువులు మారినప్పుడల్లా ప్రకృతి తన వర్ణాలను మార్చుకుంటుంది. ప్రకృతి తన భావోద్వేగాలను వర్ణలిపిలో వ్యక్తం చేస్తుంది. 'రంగులు కూడా స్వభావాల మాదిరి గానే భావోద్వేగాలను అనుసరిస్తాయి' అన్నాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. రంగుల మర్మం చిత్రకారులకెరుక, కవులకెరుక! 'కాలమనియెడు చిత్రకారుండు గీచినవి / ఆరు ఋతువుల శబల చిత్రాల వృత్త / నర్తనమ్మిది ఋతువైభవ శ్రేణి దీప్త / లలర చక్రమాగక నిరతము తిరుగుచుండు' అన్నారు సాంధ్యశ్రీ. వైవిధ్యం ప్రకృతి స్వభావం. వైవిధ్యం ప్రజాస్వామిక లక్షణం. 'వైవిధ్యంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. నిరంకుశత్వం వైవిధ్యాన్ని వ్యతిరేకిస్తుంది' అని అమెరికన్ దౌత్యవేత్త సామ్ బ్రౌన్‌బ్యాక్ అన్నారు. ప్రకృతిలో మనుషులూ భాగమే! ప్రకృతిలోని వైవిధ్యమంతా మనుషుల్లోనూ ఉంటుంది. అందుకే ప్రపంచంలో లెక్కకు మిక్కిలి భాషలు ఉన్నాయి; రకరకాల సంస్కృతులు ఉన్నాయి; మనుషులు సృష్టించిన కళలలో అనేకానేక శైలీభేదాలు ఉన్నాయి. వైవిధ్యమే లేకుంటే, మానవ సృజనకు ఆస్కారమెక్కడ? వైవిధ్యమే లేకుంటే మన జీవితాలు ఎంత నిస్సారంగా మారిపోతాయో ఊహించు కోగలమా? అనాదిగా మానవాళి వైవిధ్యాన్ని ఆమోదిస్తూనే ఉంది. అందుకు నిదర్శనమే హోలీ వంటి వసంతోత్సవాలు. హోలీ పండుగ గురించిన పురాణగాథలు ఎలా ఉన్నా, ఇది వైవిధ్యాన్ని వేడుక చేసుకునే రంగుల పండుగ. హోలీ వంటి పండుగలు ఇతర దేశాల్లోనూ ఉన్నాయి. గ్రీస్ దేశంలో జరుపుకొనే 'ఫ్లోర్ వార్' తీరు దాదాపు హోలీ మాదిరిగానే ఉంటుంది. ఈ వేడుకలో జనాలంతా వీథుల్లోకి చేరి, రంగులు కలిపిన పిండిని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. ఇరాన్‌లో జరుపుకొనే 'చహార్‌శంబే సూరీ' పండుగలో కూడా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటారు. గ్రీస్, ఇరాన్ దేశాల్లో కూడా ఈ రంగుల పండుగలను వసంతారంభంలోనే జరుపుకొంటారు. ప్రకృతిలోనే వైవిధ్యం ఉన్నప్పుడు మనుషుల్లోని వైవిధ్యాన్ని ఆమోదించడానికి శషభిషలు పడటంలో అర్థంలేదు. అయినా, కొందరికి వైవిధ్యం నచ్చదు. ప్రపంచమంతా తమ తీరులోనే ఉండాలనే మంకుపట్టు వారిది. ఇలాంటి మొండిశిఖండులకు దేశాధి కారం చేతికొస్తే, ప్రజలకు నిత్యనరకం తప్పదు. ఉదాహరణకు ఉత్తర కొరియానే తీసు కుందాం. కిమ్ జాంగ్ ఉన్ పాలనలో అక్కడ నెత్తిమీద జుట్టు కత్తిరించుకునే తీరుకూ పరిమితులు ఉన్నాయి. ప్రభుత్వామోదానికి భిన్నమైన తీరులో నెత్తిమీద జుట్టు పెంచుకుంటే, అక్కడ అంతే సంగతులు! వైవిధ్య వ్యతిరేక ధోరణులు ఇప్పుడు ప్రపంచ మంతటా ప్రబలుతున్నాయి. ఆహార, ఆచార, ఆలోచనా వైవిధ్యాలను విభేదాలుగా పరిగణించి, అసహనానికి ఆజ్యంపోసే శక్తులు కల్లోలాలను రెచ్చగొడుతున్నాయి. జీవ వైవిధ్యాన్నే కాదు, మానవాళిలోని సమస్త వైవిధ్యాలను కాపాడుకుంటేనే అది అసలైన వసంతోత్సవం కాగలదు; అదే అసలైన రంగుల పండుగ కాగలదు.

# పశ్చిమాసియా మంటలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్--కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990--91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యూ బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది. అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికా--ఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు. ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్మూజ్ జలసంధి మూతబడింది. ట్రంప్-- నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

నేటి శుభోదయ

గురువారం - 05 - మార్చి - 2026

# రోబో సలహాలు.. మంచివే!

## దేశంలో వేగంగా పెరుగుతున్న రోబో అడ్వైజర్లు

## ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ మొత్తం ఆటోమేటిక్‌గానే...

## తక్కువ వ్యయాలతో సలహా, నిర్వహణ సేవలు

## యాప్‌లతో ఈజీ కావటంతో ఆకర్షితులవుతున్న యువత

## తొలిసారిగా ఇన్వెస్ట్ చేసే వారు, బిజీగా ఉండే ప్రొఫెషనల్స్‌కి బెటర్



మీరుఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారా? సలహాదారులను ఆశ్రయిస్తున్నారా? వారికి చెల్లించాల్సిన ఫీజు ఎక్కువగా ఉందని ఆలోచిస్తున్నారా? సలహాదారులు ఎందుకులే... అనుకుంటూ మీకు తోచినట్లు ఇన్వెస్ట్‌మెంట్లు చేసి చేతులు కాల్చుకుంటున్నారా? పోనీ సలహాదారులు చెప్పినట్లే చేసినా కూడా వారి ఫీజులు పోను పెద్దగా రిటర్న్ రావటం లేదా? 'నేను పెట్టేది తక్కువ మొత్తమే కదా! ఆర్థిక సలహాదారులు ఎందుకులే' అని అనుకుంటున్నారా? ఇలాంటి వాటన్నిటికీ సమాధానమే కొత్తతరం రోబో అడ్వైజర్లు. చౌకగా పోర్టుఫోలియోలను నిర్వహించుకోవటమే కాదు... ఆకర్షణీయమైన లాభాలూ సొంత చేసుకోవచ్చు. ఈ తరం ఎక్కువగా ఆసక్తి చూపుతున్న రోబో అడ్వైజర్ల గురించి సమగ్రంగా చెప్పేదే ఈ 'వెల్త్ స్టోరీ'... దశాబ్దాలుగా ఇన్వెస్టింగ్ చేయడమంటే ఆర్థిక సలహాదారును కలవడమే కాదు. చాంతాడంత ఫారాలూ నింపాల్సి వచ్చేది. అడ్వైజరీ ఫీజులు ఎక్కువే. దీంతో ఇదంతా చాలా పెద్ద వ్యవహారంగా ఉంటూ వస్తోంది. కానీ ఇప్పుడు కొత్త టెక్నాలజీలు రోబో అడ్వైజర్లను తెచ్చాయి. వీటి సాయంతో అత్యంత చౌకగా పోర్ట్‌ఫోలియోలను నిర్మించుకోవటమే కాదు. నిర్వహణ పనులు కూడా అవే చేసిపెడుతున్నాయి.

### ఎవరీ రోబో అడ్వైజర్లు..

రోబో అడ్వైజర్లంటే మరెవరో కారు..(కావు). అల్గోరిథమ్‌లను ఉపయోగించి పోర్ట్‌ఫోలియోలను రూపొందించడంతో పాటు నిర్వహణ సేవలూ అందించే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారాలు. పోర్ట్ ఫోలియో నిర్వహణకు సంబంధించి ఇవి ప్రధానంగా ఇన్వెస్టర్ రిస్కు సామర్థ్యాలను తెలుసుకునేందుకు కొన్ని ప్రశ్నలు వేస్తాయి. వాటి సమాధానాలను బట్టి ఏ సాధనానికి ఎంత కేటాయించాలనేది వివిధ మోడల్స్‌ని బట్టి సూచిస్తాయి. అలాగే పెట్టుబడి వ్యయాలు తక్కువగా ఉండే సాధనాలను ఎంపిక చేస్తాయి. ఆటోమేటిక్‌గా రీబ్యాలెన్స్ చేస్తాయి.

అంతర్జాతీయంగా చూస్తే... బెటర్‌మెంట్, వెల్త్‌ఫ్రంట్, ఫిడిలిటీ గో, సోఫైలాంటి ప్లాట్‌ఫామ్‌లు ఈ విధానాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాయి. ఈ మోడల్‌లో తమ ఆదాయం, లక్ష్యాలు, రిస్కు సామర్థ్యాల్లాంటి ప్రశ్నలకు ఇన్వెస్టర్లు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా ఈ రోబో వ్యవస్థ ఒక డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోను సిఫార్సు చేస్తుంది. ఈ ప్రక్రియలో మనిషి జోక్యం చాలా తక్కువ. అంతా సిస్టం చూసుకుంటుంది. అందుకే ఖర్చు తక్కువగా ఉంటుంది.

### అసలెలా పని చేస్తాయి..

ఈ రోబో అడ్వైజర్లు ముందుగా రిస్క్ ప్రొఫైలింగ్ చేస్తాయి. ఈ దశలో మీరు ఎంతకాలం ఇన్వెస్ట్ చేయదల్చుకుంటున్నారు? ఒకవేళ మార్కెట్ గానీ 10 శాతం పడితే మీరెలా స్పందిస్తారు? మీ ఆదాయం ఎంత మేర స్థిరంగా ఉంటుంది? వంటి ప్రశ్నలు వేస్తాయి. మీరిచ్చే సమాధానాలను బట్టి మీ రిస్కు సామర్థ్యాన్ని అంచనా వేస్తాయి. మీరు ఎక్కువగా రిస్కు తీసుకోవడానికి ఇష్టపడతారా? లేక ఒక మోస్తరుగా తీసుకోగలరా? లేక రిస్న?కకు దూరంగా ఉంటారా? అనేది అర్థం చేసుకుంటాయి.

### పోర్ట్‌ఫోలియో నిర్మాణం ఇలా...

మీరు ఓకే చేశాక... రెండో దశలో అల్గోరిథం మీ రిస్కు సామర్థ్యాలకు అనుగుణంగా ఈక్విటీ, డెట్, కొన్ని సందర్భాల్లో బంగారం లేదా అంతర్జాతీయ అసెట్స్‌లాంటి సాధనాలకు ఎంతెంత కేటాయించవచ్చనేది నిర్ణయిస్తుంది. ఆ తర్వాత ఒకవేళ ఈక్విటీ మార్కెట్లు పెరిగి, మీరు నిర్దేశించిన స్థాయికన్నా కేటాయింపులు పెరిగిపోతే, సిస్టం ఆటోమేటిక్‌గా రీబ్యాలెన్స్ చేస్తుంది. చాలా మటుకు ప్లాట్‌ఫామ్‌లు మీ లక్ష్యాలను ట్రాక్ చేసే విధంగా పని చేస్తాయి. రిటైర్మెంట్, పిల్లల చదువులు, ఇంటి కొనుగోలు ఇలాంటి లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడిని నిర్వహిస్తాయి. తద్వారా ఆర్థిక విషయాల్లో స్పష్టతనిచ్చేందుకు ప్రయతి?నస్తాయి.

### కొత్త వారికి లాభాలెన్నో..

తక్కువ వ్యయాలు: సంప్రదాయ అడ్వైజరీ సర?వసులందించే సంస్థలు ఏటా 1-- 2 శాతం చార్జీలు లేదా లావాదేవీలకింత కమీషన్ చొప్పున వసూలు చేస్తుంటాయి. అంతా ఆటోమేటెడ్‌గానే ఉంటుంది కాబట్టి రోబో--అడ్వైజర్ల ఫీజులు చాలా తక్కువ ఉంటాయి. ఇలా ఫీజులు తక్కువగా ఉండటం వల్ల దీర్ఘకాలంలో మరింత ఎక్కువగా రాబడులు వచ్చే అవకాశం ఉంటుంది.

క్రమశిక్షణ: సాధారణంగా ఇన్వెస్ట్ చేసేటప్పుడు భావోద్వేగాలు మనల్ని ప్రభావితం చేస్తుంటాయి. భయం వల్ల కావచ్చు లేదా అత్యాశ వల్ల కావచ్చు, రిటైల్ ఇన్వెస్టర్లు సర్వసాధారణంగా ఎక్కువ రేటులో కొని, తక్కువ రేటుకు అమ్మేస్తుంటారు. ఆటోమేటెడ్ సిస్టంలలో ఇలాంటి భావోద్వేగాలు ఉండవు. వాటి తాలూకా తప్పిదాలూ ఉండవు. డేటా ఆధారిత అలొకేషన్ నిబంధనలను ఇవి పాటిస్తాయి. తద్వారా తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైనా ఇన్వెస్టర్ల పెట్టుబడులు కొనసాగేలా చూస్తాయి.

సరళత్వం: రోబో అడ్వైజర్లు దన్నుగా ఉంటే డజన్ల కొద్దీ మ్యూచువల్ ఫండ్లను విశ్లేంచుకోవాల్సిన పనిగానీ... ప్రతి రోజూ మార్కెట్ న్యూస్‌ని ట్రాక్ చేస్తూ ఉండటం గానీ చేయనక్కర్లేదు. డైవర్సిఫికేషన్ రీబ్యాలెన్సింగ్ అంతా కూడా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామే చూసుకుంటుంది.

అందుబాటు స్థాయిలో: సాధారణంగా చాలా తక్కువ మొత్తాలతో కూడా పెట్టుబడిని ప్రారంభించవచ్చు. సంపాదన అప్పుడప్పుడే మొదలుపెట్టినవారికి ఇది ఎంతో అనుకూల అంశంగా ఉంటుంది.

మన దగ్గర ఇలాంటి సాధనాలున్నాయా?

భారత్‌లోను ఇప్పుడిప్పుడే ఇలాంటి సర?వసులు అందుబాటులోకి వస్తున్నాయి. జెరోధా, గ్రో లాంటి డిస్కౌంట్ బ్రోకరేజీలు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లు.. లక్ష్యాల ఆధారిత ఇన్వెస్టింగ్ సాధనాలు, ఇన్వెస్టర్ల అవసరాలకు తగ్గట్లుగా తీర్చిదిద్దిన పోర్ట్‌పోలియోలను అందిస్తున్నాయి. కొన్ని ప్లాట్‌ఫాంలు మోడల్ పోర్ట్‌ఫోలియోలను రూపొందిస్తున్నాయి. అర్థయంత్ర, కువేర, ఇండ్‌మనీ, స్క్రిప్‌బాక్స్, ఫండ్స్ ఇండియా లాంటివి వివిధ ప్రొఫైల్స్‌కి తగ్గట్లుగా సర?వసులు ఇస్తున్నాయి. ప్రస్తుతం దేశీయంగా సుమారు 140 రోబో--అడ్వైజరీ స్టార్టప్స్ ఉన్నట్లు అంచనా. కాకపోతే ఇంకా దేశీయంగా పూర్తి స్థాయిలో అమెరికా మాదిరి ఆటోమేట్ చేసిన ఈటీఎఫ్ ఆధారిత రోబో ప్లాట్‌ఫాంలు అందుబాటులో లేవు. హైబ్రిడ్ మోడల్స్ మాత్రం వస్తున్నాయి. ఇవి లక్ష్యాల ఆధారిత మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్, పెట్టుబడులకు ముందు డిజిటల్‌గా రిస్క్ ప్రొఫైలింగ్ చేయడం, ఆటోమేటిక్‌గా సిప్‌లను సరి చేయడంలాంటివి చేస్తున్నాయి. దేశీయంగా ఫిన్‌టెక్ వినియోగం, సిప్ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, రాబోయే రోజుల్లో రోబో--అడ్వైజరీ సర?వసులు మరింత విస్తరిస్తాయనేది సుస్పష్టం.

### ఇవి ఎవరికి అనువంటే...

**తొలిసారిగా ఇన్వెస్ట్ చేస్తున్నవారికి**
**బిజీగా ఉండే ప్రొఫెషనల్స్‌కి**
**మార్కెట్‌పై పరిమిత స్థాయి పరిజ్ఞానం ఉన్న వారికి**
**దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవాలనుకునేవారికి**
**అయితే, అత్యంత సంపన్న వర్గాల వారికి, సంక్లిష్టమైన విధంగా పన్నులు కట్టాల్సిన వారికి మాత్రం వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మనుషులు అందించే అడ్వైజరీ సర?వసులే అవసరం కావచ్చు.**

### ఇప్పుడిదే ట్రెండు..

యువ ఇన్వెస్టర్లు ఇప్పుడు పేపర్ వర్క్, సేల్స్‌మెన్ బాదరబందీని కాకుండా సింపుల్‌గా ఉండే యాప్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. రోబో--అడ్వైజర్లు సరిగ్గా ఇందుకు సరిపోతాయి. సాధారణంగా చాలా మటుకు ఇండియన్స్ పెట్టుబడి అంటే అదేదో బ్రహ్మపదార్థమనే భావనతో ఇన్వెస్టింగ్‌ని వాయిదా వేస్తుంటారు. రోబో అడ్వైజరీ సాధనాలు ఇలాంటి అపోహలను పోగొట్టి.. పెట్టుబడి పెట్టడాన్ని చాలా సులభతరం చేస్తున్నాయి.

### గుర్తుంచుకోవాల్సిన విషయాలు..

పెట్టుబడులు పెట్టడం మీకు కొత్తయినా, ఎలా మొదలెట్టాలో తెలియకపోయినా, రిస్క్ ప్రొఫైలింగ్ టూల్‌తో మొదలుపెట్టండి. వైవిధ్యమైన, తక్కువ ఖర్చులు ఉండే ప్రోడక్టులను ఎంచుకోండి. స్వల్పకాలిక గందరగోళం ప్రభావంలో పడకుండా దీర్ఘకాలిక లక్ష్యాలపై ఫోకస్ చేయండి. ముఖ్యంగా రోబో--అడ్వైజర్లంటే మ్యాజిక్ చేసేసి, సంపదను సృష్టించే సాధనాలేమీ కాదు. క్రమశిక్షణతో, తక్కువ ఖర్చుతో ఇన్వెస్ట్ చేసేందుకు ఉపయోగపడే శక్తివంతమైన సాధనాలుగా మాత్రం చూడొచ్చు. అడ్వైజర్లతో గంటల తరబడి, రోజుల తరబడి చర్చిస్తూ కూర్చోడం కన్నా సింప్లిసిటీని కోరుకునే బిగినర్స్.. మార్కెట్లలోకి తొలి అడుగు వేసేందుకు ఇది స్మార్ట్ మార్గంగా ఉపయోగపడొచ్చు.

# నమో డ్రోన్ దీదీ స్కీమ్ గురించి తెలుసా?

## మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్ల పంపిణీతో సేద్యానికి టెక్నాలజీ దన్ను

## వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలకు, జీవనోపాధి మెరుగుదలకు దోహదం




గత రెండు దశాబ్దాల్లో డ్రోన్ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా ఒక శక్తిమంతమైన సాధనంగా ఎదిగింది. మన దేశం కూడా ఈ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తోంది. వ్యవసాయం, పాలన, అభివృద్ధి రంగాల్లో డ్రోన్ల వినియోగాన్ని వేగంగా విస్తరిస్తోంది. తొలుత ప్రయోగాత్మకంగా డ్రోన్ల వాడకం చిన్నగా ప్రారంభమైనా ఇప్పుడు ప్రభుత్వ సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణ, వ్యవసాయం, జాతీయ భద్రత వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే స్థాయికి చేరుకుంది. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం కింద 1,094 డ్రోన్‌లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను, జీవనోపాధిని మెరుగుపరుస్తోంది. న్యూఢిల్లీలో ఏఐ సమ్మిట్ జరుగుతున్న సందర్భంగా డ్రోన్ల హవాపై ఫోకస్... మన దేశంలో ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంతో పాటు భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల తనిఖీ, విపత్తు నిర్వహణ, రైల్వే, హైవేల పర్యవేక్షణ వంటి పనుల కోసం డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, శిక్షణ సంస్థలు, అంకుర సంస్థలు, పరిశోధన సంస్థలు, ధ్రువీకృత పైలట్‌ల కృషితో డ్రోన్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలకు లోబడి నానాటికీ విస్తరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి 2026 నాటికి దేశంలో 38,500కు పైగా నమోదిత డ్రోన్‌లు(యూఐఎన్) వాడుకలో ఉన్నాయి. 39,890 డీజీసీఏ--ధ్రువీకృత పైలట్లు సేవలందిస్తున్నారు. 244 శిక్షణా సంస్థలు డ్రోన్ సంబంధిత నైపుణ్యాలను అందిస్తున్నాయి. స్వమిత్వ పథకం కింద డ్రోన్‌లను ఉపయోగించి 3.28 లక్షల గ్రామాలను సర్వే చేశారు. 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను రూపొందించారు. సరళీకృత విధాన నిర్ణయాలు డ్రోన్ వ్యవస్థ విస్తరణకు దోహదపడుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్ల ఈ రంగం ఇంతగా అభివృద్ధి చెందింది. సరళీకృతమైన డ్రోన్ నియమాలు, 'డిజిటల్ స్కై' సింగిల్ విండో ప్లాట్‌ఫారమ్, తయారీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలు, లక్షిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, డ్రోన్ వినియోగాన్ని సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చాయి. ప్రభుత్వ పథకాల్లో డ్రోన్‌లను చేర్చడం వల్ల పనులు మరింత వేగంగా, పారదర్శకగా జరుగుతున్నాయి.

నమో డ్రోన్ దీదీ సేవలు

నవంబర్ 2023లో ప్రారంభించిన 'నమో డ్రోన్ దీదీ' కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మద్దతుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు(ఎస్‌హెచ్‌జీ) డ్రోన్లను అందించడం ఈ పథకం లక్ష్యం. వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పంట ఉత్పాదకతను పెంచడం, పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యాలు. డ్రోన్ దీదీ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ప్రముఖ ఎరువుల కంపెనీల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు 1,094 డ్రోన్లు పంపిణీ అయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో నమో డ్రోన్ దీదీ పథకం కింద అందించినవి 500కు పైగా డ్రోన్లు ఉన్నాయి. నమో డ్రోన్ దీదీ పథకం శ్రమతో కూడిన పాత పిచికారీ పద్ధతులకు స్వస్తి చెప్పి.. కచ్చితమైన ఫలితాలు సాధించే కృషి దిశగా వ్యవసాయంలో గణనీయమైన మార్పునకు శ్రీకారం చుట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌కు చెందిన ఒక డ్రోన్ దీదీ మాట్లాడుతూ డ్రోన్ శిక్షణ తనను శక్తివంతం చేసిందన్నారు. స్వయం సహాయక సంఘం తరఫున నానో ఎరువులు, పురుగు మందుల పిచికారీ సేవలను అందిస్తూ ఆదాయం పొందుతున్నానని వివరించారు.

డ్రోన్ల నిబంధనలు మీకు తెలుసా?

దేశంలో డ్రోన్ల వినియోగం వేగవంతంగా విస్తరిస్తోంది. డ్రోన్ల తయారీ, వినియోగాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర విధానపరమైన, ఆర్థిక చట్రాన్ని ఏర్పాటు చేసింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, నిబంధనల అమలును సులభతరం చేయడానికి, స్వదేశీ డ్రోన్ల ఉత్పత్తిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంది. డ్రోన్ రూల్స్ 2021ను 2022, 2023లలో సవరించారు. ఈ సవరణలు మన దేశ డ్రోన్ వ్యవస్థను సరళీకరించాయి. నియంత్రణ విధానాలు సులభతరమయ్యాయి. ఫారమ్‌ల సంఖ్యను 25 నుంచి 5కి తగ్గించారు. అనుమతుల అవసరాలను 72 నుంచి కేవలం 4కు తగ్గించారు. ఫీజుల హేతుబద్ధీకరణ జరిగింది. డ్రోన్ పరిమాణంతో సంబంధం లేకుండా ఫీజుల నిర్ణయం జరిగింది. పౌర డ్రోన్ కార్యకలాపాల్లో 500 కేజీల బరువు వరకు ఉన్న డ్రోన్ల వాడకానికి అనుమతి లభించటంతో వాణిజ్య, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగం పెరిగింది. గగనతలంలో దాదాపు 90%ను గ్రీన్ జోన్‌గా ప్రకటించారు. 400 అడుగుల ఎత్తు వరకు డ్రోన్లను ప్రభుత్వం అనుమతిస్తున్నది. 'సాంప్రదాయ పైలట్ లైసెన్స్‌కు బదులుగా డీజీసీఏ జారీ చేసే 'రిమోట్ పైలట్ సర్టిఫికేట్'ను ప్రవేశపెట్టారు. పాస్‌పోర్ట్ అవసరం లేదు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఐడీ, అడ్రస్ ప్రూఫ్ ఉంటే డ్రోన్లను నడపడానికి సరిపోతుంది. మొత్తంగా ఈ సంస్కరణలు డ్రోన్ రంగంలోకి ప్రవేశించాలనుకునే వారికి గల అడ్డంకులను గణనీయంగా తగ్గించాయి. డ్రోన్ సేవల అందుబాటును గ్రామాల్లో పెంచడానికి దోహదపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. డ్రోన్లు, డ్రోన్ విడిభాగాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించటానికి పీఎల్‌ఐ పథకానికి కేంద్రం రూ.120 కోట్లు కేటాయించింది. అంకుర సంస్థలు, ఎంఎస్‌ఎంఈలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, దేశీయ డ్రోన్ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ పథకం వీలు కల్పిస్తోంది. సెప్టెంబర్ 2025లో డ్రోన్లపై జీఎస్టీని ఏకరీతిగా 5 శాతానికి తగ్గించారు. అంతకుముందు 18%, 28% పన్ను రేట్లు ఉండేవి. డ్రోన్ రిజిస్ట్రేషన్, రిమోట్ పైలట్ సర్టిఫికేషన్, టైప్ సర్టిఫికేషన్, ఆర్టీపీఓ అధికారాల వంటి నియంత్రణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్ నుంచి ఈజీసీఏకి మార్చారు. విమాన ప్రణాళిక, ఎయిర్‌స్పేస్ మ్యాప్ వంటి కార్యాచరణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానితమై కొనసాగుతున్నాయి. మన దేశంలో డ్రోన్ వ్యవస్థ పైలట్ ప్రాజెక్టుల స్థాయి నుంచి ఆవిష్కరణ--ఆధారిత ప్రధాన స్రవంతి రంగంగా ఎదిగింది. మహిళా సాధికారత, గ్రామీణ సదుపాయాలు, దేశీయ తయారీకి మద్దతు ఇచ్చే కార్యక్రమాలతో ప్రభుత్వం సాంకేతిక ఆవిష్కరణలను, విస్తృత డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. డ్రోన్లు ఇప్పుడు వ్యవసాయం, భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తు అంచనా, పౌర సేవల పంపిణీ వంటి కీలక రంగాలలో భాగమయ్యాయి.

పంట నష్టాల సేకరణ సులువు

దేశంలో అనేక రంగాల్లో డ్రోన్లు వివిధ రంగాలలో సామాజిక--ఆర్థిక అభివృద్ధి ఫలితాలను అందిస్తున్నాయి. వ్యవసాయంలో వీటి వినియోగం మహిళా రైతులకు సాధికారత కల్పించడమే కాకుండా పంట నష్టాల అంచనా పనులను మెరుగుపరిచింది. మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళికలో ఇవి చురుకైన పర్యవేక్షణ, మెరుగైన వనరుల నిర్వహణకు వీలు కల్పించాయి.

భూ వివాదాల పరిష్కారానికి డ్రోన్లు

సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రువైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్(స్వమిత్వ) పథకంలో డ్రోన్ సాంకేతికత ప్రధాన భూమిక పోషిస్తోంది. ఈ పథకాన్ని ఏప్రిల్ 2020లో ప్రారంభించారు. దీన్ని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా అమలు చేస్తున్నాయి. భూ వివాదాలను పరిష్కరించడానికి, బ్యాంకు రుణాలు పొందడాన్ని సులభతరం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్ ఆధారిత మ్యాపింగ్ చేపట్టారు. డిసెంబర్ 2025 నాటికి 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులు సిద్ధమయ్యాయి.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్ హెచ్‌ఏఐ) అన్ని హైవే ప్రాజెక్టుల కోసం ప్రతి నెలా డ్రోన్--వీడియో రికార్డింగ్‌లను తప్పనిసరి చేసింది. విపత్తు నిర్వహణ, అత్యవసర సేవలకు కూడా డ్రోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. రైల్వే ట్రాక్‌లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, నిర్వహణ కోసం రైల్వే మంత్రిత్వ శాఖ యూఏవీలు/డ్రోన్లను ఉపయోగిస్తోంది. అదేవిధంగా, దేశ రక్షణలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .